ప్రజాశక్తి
బుధవారం 30 నవంబర్ 2022
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

విన్యాసాలకు నౌకాదళం సిద్ధం

◆ 4న విశాఖ తీరంలో నేవీ డే ◆ హాజరుకానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ సాగర తీరం మళ్లీ సైనిక విన్యాసాలతో ఆహ్లాదపరిచేందుకు సిద్ధమవుతోంది. ప్రతి ఏటా డిసెంబరు 4న జరిగే నేవీ డే (నావికాదళ దినోత్సవం)ను ఈసారి అత్యంత ఘనంగా నిర్వహించడానికి తూర్పు నౌకాదళం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే ఈ నెల 28 సాయంత్రం సైనిక విన్యాసాల రిహార్సల్స్‌ను చేపట్టి అబ్బురపరిచింది. మరో దఫా రిహార్సల్స్ డిసెంబరు 2న ఆర్‌కె బీచ్‌లో ఉంటాయి. ఫైనల్ ఈవెంట్ 4న సాయంత్రం వేళ విశాఖ తీరంలో నావికాదళ దినోత్సవం ఘనంగా జరుగనుంది.

నేవీ డే రిహార్సల్స్‌లో పాల్గొన్న నావికులు

నేవీ డేలో భాగంగా.. ఉత్సవ ప్రారంభ సూచకంగా 1971లో పాకిస్తాన్‌లోని కరాచీ హార్బర్‌పై మన భారత నావికాదళ విజయానికి గుర్తుగా 1996లో విశాఖ బీచ్‌లో భారత నావికాదళం నిర్మించిన 'వార్ మెమోరియల్ (విక్టరీ ఎట్ సీ) వద్ద వీరులకు పుష్పగుచ్ఛాలు సమర్పించి నేవీ స్మరించుకోవడం ఆనవాయితీ. ఈసారి ఉత్సవాలకు తూర్పునౌకాదళం వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాస్‌గుప్తా సారథ్యంలో ఏర్పాట్లు సాగుతున్నాయి. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా నేవీ డేలో పాల్గొననున్నారని తూర్పు నౌకాదళం ప్రకటించింది. నేవీ నౌకలు, జలాంతర్గాములు, ఎయిర్ క్రాఫ్ట్, ప్రత్యేక యుద్ధ కళలను ప్రదర్శించే స్పెషల్ ఫోర్స్ విన్యాసాలను రాష్ట్రపతి ఆ రోజు సమీక్షిస్తారు.

ఆపరేషనల్ డెమాన్‌స్ట్రేషన్స్

నౌకాదళం శక్తి సామర్థ్యాలను నేవీ డే సందర్భంగా ఏటా డిసెంబరు 4న ప్రదర్శిస్తారు. విశాఖ నగరం, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ విన్యాసాలను తిలకించేందుకు ఏటా బారులు తీరుతారు. ఒళ్లు గగుర్పొడిచే సైనిక విన్యాసాలను సముద్రం, ఆకాశంలోనూ, భూమిపైనా నావికులు ప్రదర్శిస్తారు. ఈసారి రాష్ట్రపతితో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ఉన్నతాధికారులు, మంత్రిత్వ శాఖలకు చెందిన వారు అతిథులుగా పాల్గొననున్నారు. భారత నౌకాదళాధిపతి ఆర్.హరికుమార్ ఆతిథ్యం వహిస్తారు.

నౌకలు, యుద్ధ విమానాల సందడే సందడి

మెరైన్ కమాండోల స్కై డైవింగ్‌లతో వీక్షకులకు పూర్తిగా సాహసాల విందుగా నేవీ డే మారనుంది. నౌకలు, జలాంతర్గాములు, హెలికాప్టర్‌లు, వివిధ రకాల యుద్ధ విమానాలు ఆ రోజున అందంగా అలంకరించబడి ఉంటాయి. సాయంకాలం వేళ 15 నౌకలు, 25 యుద్ధ విమానాలు దీపకాంతులతో చూడముచ్చటగా మారతాయి. దీపకాంతులకు శంకర్, ఈశాన్, లోయ్ సంగీతాన్ని నావికాదళం జోడించనుంది. నావికాదళ బ్యాండ్ మరో ప్రత్యేక ఆకర్షణ. పెద్ద సంఖ్యలో ప్రజలు, అధికారులు, అనధికారులు మిగతా 2లో..

యుటిఎఫ్ నాయకుల గృహ నిర్బంధం

విజయవాడ వెళ్లకుండా అడ్డంకులు సృష్టించిన పోలీసులు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలు విడుదల చేయాలని కోరుతూ విజయవాడ ధర్నాచౌక్ వద్ద బుధవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్ర స్థాయి ధర్నాకు ఉపాధ్యాయులు వెళ్లకుండా ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టించింది. ధర్నాకు ప్రభుత్వం అనుమతివ్వడంతో వాహనాల్లో విజయవాడ బయలుదేరుతున్న ఉపాధ్యాయులకు మంగళవారం పోలీసులు ఫోన్లు చేసి స్టేషన్‌కు రావాలని తెలిపారు. విజయవాడ వెళ్లబోమంటూ లెటర్లు ఇవ్వాలని చెప్పడంతో అందుకు నిరాకరించిన యుటిఎఫ్ నాయకుల ఇళ్ల వద్దకు పోలీసులు వెళ్లి బయటకురాకుండా నిర్బంధించారు. యుటిఎఫ్ విశాఖపట్నం జిల్లా ప్రధాన కార్యదర్శి టి.అప్పారావు, కార్యదర్శి కిరణ్, కోశాధికారి అంబేద్కర్‌ను గృహ నిర్బంధం చేశారు. విజయవాడ వెళ్లేందుకు సిద్ధపడుతున్న ఉపాధ్యాయ సంఘ నాయకుల ఇళ్ల వద్ద మంగళవారం సాయంత్రం నుంచి పోలీసులు పహారాకాశారు. యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి చినబ్బాయ్‌కు ఫోన్ చేసి స్టేషన్‌కు రావాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఎఫ్, ఎపిజిఎల్ఐ, డిఎ బకాయిలు, సరెండర్ లీవులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, సిపిఎస్ ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ తదితర పెండింగ్

పోలీసు నిర్బంధంలో యుటిఎఫ్ నేత అంబేద్కర్

బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ఈ నెల 22న ఉమ్మడి జిల్లా కలెక్టరేట్ల వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నాలు జరిగాయి. ప్రభుత్వం స్పందించకపోవడంతో విజయవాడ ధర్నాచౌక్ వద్ద రాష్ట్ర స్థాయి ధర్నాకు యుటిఎఫ్ పిలుపునిచ్చింది. ఈ ధర్నాకు బయల్దేరుతున్న ఉపాధ్యాయ నాయకులు, ఉపాధ్యాయులను వెళ్లకుండా అడ్డుకొనేందుకు పోలీసులను ప్రభుత్వం రంగంలోకి మిగతా 2లో..

363వ రోజుకు మత్స్యకారుల ధర్నా

▶ వార్త 8లో..

కార్మికోద్యమానికి నండూరి జీవితం అంకితం

▶ వార్త మెయిన్‌లో..

పలు మార్గాల్లో ప్రత్యేక రైళ్లు

▶ వార్త 2లో..

తంగుడుబిల్లిలో గృహ నిర్మాణాల మ్యాపును చూపుతూ మాట్లాడుతున్న మంత్రి రమేష్

పేదల సొంతింటి కల సాకారం

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్

వార్త 8లో..

ఆశాలకు రూ.26 వేలు కనీస వేతనం

ఆశా వర్కర్స్ యూనియన్ విశాఖ, అనకాపల్లి జిల్లా మహాసభల డిమాండ్

అనకాపల్లి జిల్లా మహాసభలో మాట్లాడుతున్న ధనలక్ష్మి

ప్రజాశక్తి - అనకాపల్లి : ఆశా కార్యకర్తలకు రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో మంగళవారం కె.రామలక్ష్మి అధ్యక్షతన సంఘం అనకాపల్లి జిల్లా మహాసభ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ధనలక్ష్మి మాట్లాడుతూ తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్లకు పని భారం పెరిగిందన్నారు. ఆశాలకు పని భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కనీస బీమా సదుపాయం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్‌మెంట్ సమయంలో ఎటువంటి బెనిఫిట్లు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ పథకాలు అందజేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకర్‌రావు మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో ఆశా కార్యకర్తలు సతమత మవుతున్నారన్నారు. వైద్య రంగాన్ని ప్రైవేటు పరం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. దీనిని కార్మికులంతా ఐక్యంగా తిప్పి కొట్టాలన్నారు. సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.సత్యవతి, రామలక్ష్మి, పార్వతి, లక్ష్మి పాల్గొన్నారు.

కలెక్టరేట్ (విశాఖపట్నం) : ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని, అప్పటి వరకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి సిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు పిలుపునిచ్చారు. ఆశా వర్కర్స్ యూనియన్ మిగతా 2లో..

విశాఖ జిల్లా మహాసభలో మాట్లాడుతున్న నర్సింగరావు

మొదటి పేజీ తరువాయి..

విన్యాసాలకు నౌకాదళం సిద్ధం

రానుండడంతో తూర్పునౌకాదళం వివిఐపి, విఐపి, ఇతర పాస్‌లు జారీ చేస్తోంది.

ఇంతవరకూ నౌకాదళ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతులు

విశాఖలో జరిగిన నౌకాదళ వేడుకల్లో ఇంతవరకూ ముగ్గురు రాష్ట్రపతులు భాగస్వాములయ్యారు. 2006లో యుద్ధనౌకల సమీక్ష (పిఎఫ్‌ఆర్‌)లో పాల్గొనేందుకు నాటి రాష్ట్రపతి అబ్దుల్ కలామ్, 2016లో అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష (ఐఎఫ్‌ఆర్‌)కు అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, 2022 ఫిబ్రవరిలో జరిగిన పిఎఫ్‌ఆర్ (ప్రెసిడెంట్స్ ఫ్లీట్ రివ్యూ)లో పాల్గొనేందుకు గత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ హాజరయ్యారు. విశాఖలో జరిగే నౌకాదళ వేడుకల్లో పాల్గొనే నాలుగో రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము నిలువనున్నారు.

బీచ్‌ను శుభ్రంగా ఉంచాలి : నావికాదళం విజ్ఞప్తి

ఈ నెల 2న నేవీ రిహార్సల్స్, సెంబర్ 4న మెయిన్ ఈవెంట్ జరుగనున్న దృష్ట్యా యుద్ధ విమానాలు ఆకాశంలో చక్కర్లు కొడుతున్నప్పుడు వాటికి ఆటంకంగా పక్షులు ఉండే అవకాశముందని, బీచ్‌ను శుభ్రంగా ఉంచితే పక్షుల తాకిడి తగ్గే అవకాశముందని తూర్పునౌకాదళం మంగళవారం తెలిపింది.

యుటిఎఫ్ నాయకుల గృహ నిర్బంధం

దించింది. ప్రభుత్వ అణచివేత చర్యలను యుటిఎఫ్ ఖండించింది. 2018 జులై నుంచి నేటి వరకు డిఎలు మంజూరు చేయాలని, రిటైర్ అయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని ధర్నాకు బయల్దేరిన ఉపాధ్యాయులను అరెస్టు చేయడం అన్యాయమని యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.చినబ్బాయ్ పేర్కొన్నారు.

ఆశాలకు రూ.26 వేలు కనీస వేతనం

విశాఖ జిల్లా ప్రథమ మహాసభ జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో వి.మేరి, ఎస్.పద్మ, కుమారి, సీతారత్నం అధ్యక్షవర్గంగా మంగళవారం జరిగింది. సభకు ముఖ్య అతిథిగా హాజరైన నర్సింగరావు మాట్లాడుతూ ఆశా వర్కర్లపై పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి మూడేళ్ల నుంచి పోరాడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టడం సరైంది కాదన్నారు. కోవిడ్ కాలంలో ఆశాలు తీవ్రంగా శ్రమించినా ఎటువంటి సాయమూ అందలేదని తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మహాసభ 14 మందితో ఆఫీస్‌బేరర్స్, 33 మందితో జిల్లా కమిటీని ఎన్నుకుంది. సంఘం విశాఖ జిల్లా గౌరవాధ్యక్షులుగా పి.మణి, అధ్యక్షులుగా ఎస్.పద్మ, కార్యదర్శిగా వి.మేరీ, కోశాధికారిగా వై.సీతారత్నం, ఉపాధ్యక్షులుగా బి.లీలావతి, దయానా, వై.పద్మ, ఎం.కనకరత్నం, జి.కుమారి, సహాయ కార్యదర్శులుగా లక్ష్మి, భారతి, అన్నపూర్ణ, సన్యాసి, పైడమ్మ, సరస్వతి ఎన్నికయ్యారు.

పలు మార్గాల్లో ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : శబరిమల వైపు వెళ్లాలనుకునే అయ్యప్ప భక్తుల అదనపు రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈస్ట్‌కోస్ట్ రైల్వే విశాఖపట్నం - కొల్లాం మధ్య ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది. 08567 విశాఖపట్నం-కొల్లాం వీక్లీ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 4 నుంచి జనవరి 15 వరకు ప్రతి ఆదివారం ఉదయం 07.20 గంటలకు విశాఖపట్నం నుండి బయలుదేరి, తర్వాతి రోజు మధ్యాహ్నం 12.55 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. 08568 కొల్లాం - విశాఖపట్నం వీక్లీ స్పెషల్ రైలు డిసెంబర్ 5 నుంచి జనవరి 16 వరకు ప్రతి సోమవారం రాత్రి 20.45 గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి, మరుసటి రోజు రాత్రి 23.50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. విశాఖపట్నం-అరకు-విశాఖపట్నం మధ్య డిసెంబర్ 3 నుంచి జనవరి 22 వరకు ప్రతి శని, ఆదివారాల్లో ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వే శాఖ నిర్ణయించింది.

08501 విశాఖపట్నం-అరకు ప్రత్యేక రైలు శని, ఆదివారాల్లో ఉదయం 08.30 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి ఉదయం 11.30 గంటలకు అరకు చేరుకుంటుంది. 08502 అరకు - విశాఖపట్నం ప్రత్యేక రైలు డిసెంబర్ 3 నుంచి జనవరి 22 వరకు శని, ఆదివారం మధ్యాహ్నం 14.00 గంటలకు అరకులో బయలుదేరి, సాయంత్రం 18.00 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైళ్ల విశాఖపట్నం - అరకు స్టేషన్ల మధ్య సింహాచలం, కొత్తవలస, బొర్రా గుహలు వద్ద ఆగుతాయి.

26 అజెండాలు.. రూ.కోట్ల ప్రతిపాదనలు

1న జివిఎంసి స్థాయీ సంఘం సమావేశం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

జివిఎంసి స్థాయీ సంఘం సమావేశం డిసెంబర్ 1న ఉదయం 11 గంటలకు జరుగనుంది. సుమారు 26 అజెండాలపై సభ్యులు చర్చించనున్నారు. గతంలో ప్రతిపాదించిన పలు పనులకు ఆమోద ముద్ర వేసే దిశగా స్థాయీ సంఘం సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఈ నెల 18న జరిగిన స్థాయీ సంఘం సమావేశంలో 10 తీర్మానాలు చేసి వాటిని ఆమోదించారు. ఈ సారి జరుగనున్న అంశాల వివరాల్లో కొన్నింటిని పరిశీలిస్తే.. ప్రధానంగా జివిఎంసి ప్రజారోగ్య విభాగం - ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న సిబ్బంది ఇపిఎఫ్, ఇఎస్‌ఐ సంబంధిత రికార్డుల నిర్వహణ, డెత్ ఇన్సూరెన్స్ వాటి వివరాలను పొందేందుకుగానూ కన్సల్టెన్సీ సేవలు 18 నెలల పాటు వినియోగించుకునే నిమిత్తం జివిఎంసి ఆ సేవలకు చెల్లింపులు జరిపేలాగ రూ.39,91,680తో సదరు కన్సల్టెన్సీ మెస్సర్స్, వివిఎస్‌పిఎస్ అండ్ కో చార్టర్డ్ అకౌంటెంట్స్ వారికి ఇచ్చేందుకు ఆర్థికపరమైన అనుమతులు కోరనున్నారు. అలాగే జివిఎంసిలో ప్రజారోగ్య విభాగం పారిశుధ్య విభాగానికి కావాల్సిన పనిముట్లు కింద ఏప్రాన్స్ 2022-23 సంవత్సరానికిగానూ సుమారు రూ.28 లక్షల పైచిలుకు మొత్తానికి స్థాయీ సంఘం పరిపాలనాపరమైన ఆమోదం కోసం అధికారులు పెడుతున్నారు.

మంత్రి గుడివాడ విజ్ఞప్తులు

రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కూడా పలు విజ్ఞప్తులను జివిఎంసికి చేశారు. ఆయన స్వగృహానికి సమీపంలోని గుడివాడ అప్పన్న కాలనీ, అక్కిరెడ్డిపాలెం ప్రాంతాల్లో శ్మశాన వాటికలు శిథిలావస్థకు చేరుకున్నాయని, గాజువాక పరిధిలోని 68వ వార్డు మిందిలో పనులకు రూ.49.95 లక్షలు, అక్కిరెడ్డిపాలెంలో రూ.49 లక్షలు, గుడివాడ అప్పన్న కాలనీలో రూ.30 లక్షల పనుల కోసం ప్రతిపాదనలు చేశారు. ఇలా మంత్రి నుంచి కూడా పలు విజ్ఞప్తులు రావడం విశేషం.

వివిధ జోన్లలో పాత వాణిజ్య సముదాయాల రెగ్యులరైజేషన్ నిమిత్తం వచ్చిన పలు విజ్ఞప్తులను స్థాయీ సంఘం పరిష్కరించే అవకాశాలున్నాయి. ఈ నెల 12న విశాఖకు దేశ ప్రధాని నరేంద్రమోదీ వచ్చిన సందర్భంగా జివిఎంసి ఆధ్వర్యంలో ప్రయివేటు పారిశుధ్య కార్మికులను నియమించుకుని జోన్ 3లోకి షిఫ్ట్ చేసినందుకుగానూ రూ.లక్షా 57 వేలు ఖర్చయినట్లు పేర్కొన్నారు.

స్థాయీ సంఘం సమావేశంలో దీనిపైనా సభ్యులు నిర్ణయం తీసుకోనున్నారు. మెస్సర్స్ శ్రీనివాస రాగ్ పికర్స్ (ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల సేకరణ, లేబర్ సరఫరాదారులకు మొత్తాలు చెల్లించే దిశగా చర్చ జరుగనుంది.

పంచకర్లతో సీతంరాజు సుధాకర్ తదితరులు

పంచకర్లకు స్వాగతం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వైసిపి విశాఖ జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన పంచకర్ల రమేష్‌బాబుకు పార్టీ నగర కార్యాలయంలో అపూర్వ స్వాగతం లభించింది. ఆయనకు ఘన స్వాగతం పలికిన వారిలో వైసిపి ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ఉన్నారు.

జర్నలిస్టుల సహకారం మరువలేనిది

రాజకీయంగా తన ఎదుగుదలకు జర్నలిస్టులు అందించిన సహకారం మరవురానిదని పంచకర్ల రమేష్ బాబు అన్నారు. మంగళవారం ఉదయం మద్దిలపాలెంలోని వైసిపి కార్యాలయంలో వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు ఆధ్వర్యాన ఫోరం కార్యవర్గ సభ్యులు రమేష్ బాబును మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు.

మహిళలకు భద్రత కరువు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : దేశంలో మహిళలకు భద్రత కరువైందని తెలుగు శక్తి అధ్యక్షులు బివి.రామ్ ఆవేదన వెలుబుచ్చారు. మంగళవారం సాయంత్రం మీడియాతో ఆయన మాట్లాడుతూ రాజధాని ఢిల్లీ సహా అనేక రాష్ట్రాల్లో మహిళలు క్షేమంగా జీవించలేని పరిస్థితి ఉందన్నారు. మహిళల రక్షణకు బలమైన చట్టం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. త్వరలోనే కేంద్ర హోం శాఖ మంత్రిని కలిసి పరిస్థితిని వివరిస్తానన్నారు.

లబ్ధిదారులకు టిడ్కో గృహాలు వెంటనే ఇవ్వాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : నిర్మాణం పూర్తయిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు తక్షణం అందజేయాలని సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు డిమాండ్ చేశారు. పాత నగరం సి హార్స్ జంక్షన్ సమీపంలో నిర్మాణంలో ఉన్న టిడ్కో గృహాల సముదాయాన్ని మంగళవారం సాయంత్రం సిపిఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణం దాదాపు పూర్తయిందని, కొద్దిపాటి మౌలిక సదుపాయాలు మాత్రమే కల్పించాల్సి ఉందని అన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION VISAKHAPATNAM

PUBLIC NOITICE

E-File No. 306678, Dt. 25-11-2022

The Commissioner, Greater Visakhapatnam Municipal Corporation, Visakhapatnam has approved Road Development Plan showing the proposed 100'-0" Road connecting from Mithilapuri VUDA Colony 100' wide road to Law Collage 100'-00" Road in S.No's. 295/P, 296/P, 330/P, 370/P, 371/P, 369/P, 368/P, 383/P of Madurawada Village belongs and passing through 6 approved layouts vide LP No. 11/1998, 14/2000, 01/2001, 56/2017, 19/2003, 16/2011 as per G.O.Ms. No. 180 MA & UD, Dt. 01-10-2020.

Hence, the general public are hereby informed to submit their objections / suggestions if any, in this regard within 15 days from the date of publication of this notification to GVMC pertaining to the above approval of 100'-0" Road connecting from Mithilapuri VUDA Colony 100' wide road to Law Collage 100'-00" Road in S.No. 295/P, 296/P, 330/P, 370/P, 371/P, 369/P, 368/P, 383/P of Madhurawada Village belongs and passing through 6 approved layouts vide LP No. 11/1998, 14/2000, 01/2001, 56/2017, 19/2003, 16/2011, Failing which it will be considered that there are no objections / suggestions etc., and the above approval of Road Development Plan (RDP) will be processed as per rules

Sd/- COMMISSIONER, GVMC

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
S.O.P. 39/2022

Between :
1)Dudi Thirumalesh, S/o. Appa Rao, R/at 6-97, Santhi Nagar, Chinamushidiwada, Pendurthi, Visakhapatnam-73
2)Dudi Venkat, S/o. Appa Rao, Rest-do-
3)Thumpala Jhansi, W/o. Nanaji, D/o. D. Appa Rao, Rest-do-
...Petitioners

And:
NIL ...Respondents

జనరల్ నోటీసు

ఇందుమూలంగా యావన్మందికీ తెలియ జేయునది ఏమనగా, పై పిటిషనర్లు పై కోర్టులో పై SOP నెంబరు దాఖలు చేసి విశాఖపట్నం Central Ware Housing Corporationలో పని చేస్తూ తేది: 13-01-2018న కాలం చేసిన దూది సూరిబాబుకి పిటిషనర్లు Legal Heirs అయి, ఆయన పేర ఆయనకు చెందిన Death benifits రూ. 1,12,16,428-50 పైసలు పిటిషనర్లు రాబట్టు కొనుటకు గాను, పిటిషనర్లను, చనిపోయిన దూది సూరిబాబు LR'sగా Succession Certifiate ఇప్పించవలసినదిగా కోరియున్నందున, ఇందు విషయమై ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్నయెడల **తేది: 07-12-2022న ఉ॥ గం. 10-30 ని॥లకు** హాజరై పై ఉదహరించిన శ్రీ కోర్టు వారికి తెలియజేయగలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

KUPPILI MURALIDHAR, B. MARTHA & G. JOHN PRASAD, Advocates, Visakhapatnam, Cell: 9849392477.

మహారాజశ్రీ బొబ్బిలి అడిషినల్ జూనియర్ సివిలల్ జడ్జి కోర్టు వారి దివ్య సముఖమునకు
OS No 252/2021

కోడెల సన్యాసప్పడు ....వాది
మల్లడి విమలావతి వగైరా ....ప్రతివాదులు

4వ ప్రతివాది

చెలికాని వెంకట ప్రసన్నకుమార్ @ వెంకట గొడబవన్న ప్రసన్నకుమార్ S/o విజయ ధర్మారావు D.No-49-52-6, శంకరమఠం రోడ్డు, ద్వారకానగర్ విశాఖపట్నం

పై నెంబరు దావా నందు మీ తాలూకా హాజరు నిమిత్తం అనేక పర్యాయములు నోటీసు పంపించిననూ, మీరు గ్రామంలో ఉంటూనే తప్పించుకు తిరుగుచున్నందున పై నెంబరు దావానందు మీ తాలూక హాజరు నిమిత్తం తే 21-12-2022ది వాయిదా అయి ఉన్నది కావున మీరు **తే 21-12-2022 దీన ఉదయం 10:30 గంటల**కు పైకోర్టులో మీరు ఖుద్దున గానీ మీ వకీలు ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియ జేసుకొనేవచ్చును. అట్లు హాజరుకాని ఎడల పై నెంబరు దావానందు మీ పరోక్షమున తీర్మానించడం మగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

"By Order of the Court"

P.V. కృష్ణారావు
Ch.సత్యనారాయణ
బొబ్బిలి వాది తరపు న్యాయవాదులు
తేది: 30.11.2022 బొబ్బిలి

మహారాజశ్రీ బొబ్బిలి అడిషినల్ జూనియర్ సివిలల్ జడ్జి కోర్టు వారి దివ్య సముఖమునకు
OS No 252/2021 IA 576/2021

కోడెల సన్యాసప్పడు ....పిటీషనర్/వాది
మల్లడి విమలావతి వగైరా....రెస్పాండెంట్లు ప్రతివాదులు

4వ రెస్పాండెంటు

చెలికాని వెంకట ప్రసన్నకుమార్ @ వెంకట గొడబవన్న ప్రసన్నకుమార్ S/o విజయ ధర్మారావు D.No-49-52-6, శంకరమఠం రోడ్డు, ద్వారకా నగర్ విశాఖపట్నం

పై నెంబరు దావా నందు మీ తాలూకా హాజరు నిమిత్తం అనేక పర్యాయములు నోటీసు పంపించినను మీరు గ్రామంలో ఉంటూనే తప్పించుకు తిరుగుతున్నందున పై నెంబరు దావానందు మీ తాలూకా హాజరు నిమిత్తం తే 21-12-2022ది వాయిదా అయి ఉన్నది కావున మీరు **తే 21-12-2022 దీన ఉదయం 10:30 గంటల**కు పైకోర్టులో మీరు ఖుద్దున గానీ మీ వకీలు ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియ జేసుకొనేవచ్చును. అట్లు హాజరుకాని ఎడల పై నెంబరు దావానందు మీ పరోక్షమున తీర్మానించడం మగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

"By Order of the Court"

P.V. కృష్ణారావు
Ch.సత్యనారాయణ
బొబ్బిలి వాది తరపు న్యాయవాదులు
తేది: 30.11.2022 బొబ్బిలి

మహారాజశ్రీ అనకాపల్లి 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్. నెం. 138 / 2022

బిట్వీన్:
వర్రి అర్జున్‌రావు వగైరా . . . వాదులు
మరియు:
పైలా మన్మధరావు వగైరాలు . . . ప్రతివాదులు

1,3 ప్రతివాదులకు దావా సమను

1. పైలా మన్మధరావు, తండ్రి భీమారావు హిందూ, వయస్సు 48 సం॥, డో.నెం. 45-57-1/10/6, ప్లాట్‌నెం.6 పార్థా రెసిడెన్సి, నాగేశ్వరరావు గేస్ ఏజెన్సీ దగ్గర, నరసింహనగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం.
2. వర్రి పోతురాజు, తండ్రి అచ్చంనాయుడు హిందూ, వయస్సు 35 సం॥, డో.నెం. 1-82, లాలం కొత్తూరు విలేజ్ కశింకోట మండలం, విశాఖపట్నం జిల్లా.

ఇందలి వాదులు షెడ్యూలు ఆస్తికి హక్కు స్థిరపరచమని కోరుతూ పై దావాదాఖలు చేయగా, సదరు దావాలో 1,3 ప్రతివాదులైన ఎన్నిసార్లు కోర్టు వారు సమన్లు పంపినను మీరు అందుకోనందున, సదరు కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **12-12-2022వ తేదీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు **ఉదయం 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేక లాయరుగారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు, పై దావా తీర్మానించ బడునని ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.

వి.వెంకట జోగయ్య
ఎం.శ్రీనివాసరావు
వాదులు తరపు అడ్వకేట్స్, అనకాపల్లి.

మహారాజశ్రీ అనకాపల్లి 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. 159/2022 ఇన్ ఒ.ఎస్. 138/2022

బిట్వీన్:
వర్రి అర్జున్‌రావు వగైరాలు
. . . పిటిషనర్స్ / ప్లైంటిప్సి
మరియు:
పైలా మన్మధరావు వగైరాలు
. . . రెస్పాండెంట్స్/ డిపెండెంట్స్

1,3 రెస్పాండెంట్స్/డిఫెండెంట్లుకు నోటీస్

1. పైలా మన్మధరావు, తండ్రి భీమారావు హిందూ, వయస్సు 48 సం॥, డో.నెం. 45-57-1/10/6, ప్లాట్‌నెం.6 పార్థా రెసిడెన్సి, నాగేశ్వరరావు గేస్ ఏజెన్సీ దగ్గర, నరసింహనగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం.
2. వర్రి పోతురాజు, తండ్రి అచ్చంనాయుడు హిందూ, వయస్సు 35 సం॥, డో.నెం. 1-82, లాలం కొత్తూరు విలేజ్ కశింకోట మండలం, విశాఖపట్నం జిల్లా.

పై నెంబరు ఐ.ఎ.159/2022లో కోర్టు వారు పంపిన నోటీసులు మీరు అందుకోనందున, సదరు కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **12-12-2022వతేదీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు **ఉదయం 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేక లాయరుగారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు, పై నెంబరు ఐ.ఎ.159/2022 తీర్మానించ బడునని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

వి.వెంకట జోగయ్య
ఎం.శ్రీనివాసరావు
వాదులు తరపు అడ్వకేట్స్, అనకాపల్లి.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - ఆరిలోవ : మోటార్ డ్రైవర్ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలని మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.రెహమాన్ డిమాండ్ చేశారు. జై హనుమాన్ మారుతి క్యాబ్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ముడసర్లోవ పార్కులో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెహమాన్ మాట్లాడుతూ, డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరవేయాలని సూచించారు. నరేంద్ర మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రమాదాల నివారణ పేరుతో జిఒ 21 తెచ్చి డ్రైవర్లపై అధిక అపరాధ రుసుం వేస్తున్నారన్నారు. దీంతో ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిఒ 21 రద్దుచేయాలని, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.ముఖలింగం, కె.కనకరాజు, వి.పాండు, రమణ, జి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

పంచకర్లకు అభినందనలు

ప్రజాశక్తి - ఆరిలోవ : విశాఖ జిల్లా వైసిపి అధ్యక్షులుగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబును ఎపి ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, జివిఎంసి 10వ వార్డు వైసిపి అధ్యక్షులు పతివాడ కనకరాజు, వార్డు నాయకులు బొండా శ్రీను, గోవిందు మంగళవారం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రమేష్ బాబును సత్కరించారు.

ఎన్ఎస్ఆర్ఐటిలో రూబ్రిక్స్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని శొంఠ్యాం వద్దగల నడిపల్లి సత్యనారాయణ రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో రూబ్రిక్స్‌ని జెఎన్‌టియు డిఎపి డాక్టర్ మురళీకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోధనను మరింత నాణ్యతగా అందించేందుకు ఇది చాలా అవసరమన్నారు. ఎన్‌బిఎ లక్ష్యంగా విద్యలో పురోగతి సాధించే దిశగా ఇది ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మురుగు దాస్, కళాశాల కార్యదర్శి ప్రసాద్‌రాజు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

'టిడిపి మాటామంతిని విజయవంతం చేయండి'

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని తునివలస పంచాయతీలో బుధవారం తెలుగుదేశం తలపెట్టిన 'మాట మంతి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ కోరారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం రాష్ట్ర మహిళా అధ్యక్షులు వంగలపూడి అనిత, ఉపాధ్యక్షులు కురిమిన లీలావతి హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ స్థాయి నాయకులు హాజరు కావాలని కోరారు.

నేడు 508 మందికి జగనన్న శాశ్వత భూ హక్కు పత్రాలు

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని బుడ్డవలస గ్రామంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పంపిణీ చేస్తారని తహశీల్దార్ లోకేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమములో చిన్నాపురం, తిమ్మాపురం, బుడ్డివలస, బుడ్డివలస అగ్రహారం గ్రామాలకు చెందిన 508 మంది రైతులకు జగనన్న శాశ్వత భూ హక్కు పత్రలు అందజేస్తారని పేర్కొన్నారు.

క్రైస్తవులపై దాడులు హేయం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణం బెరాక ప్రార్థన మందిరం సమీపంలో రానున్న క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని కరపత్రాలు పంచుతుండగా మతోన్మాద శక్తులు క్రైస్తవులపై దాడి చేయడాన్ని ఖండిస్తూ మంగళవారం ఎల్‌ఐసి దరి అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి క్రిస్టియన్ మైనార్టీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు ఊరుకూటి డేవిడ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మతోన్మాద శక్తులు పెట్రేగిపోతున్నాయన్నారు. తాడిపత్రి ఘటనే దీనికి నిదర్శనమన్నారు. మత స్వాతంత్ర్యపు హక్కును మతోన్మాద శక్తులు కాలరాస్తున్నా, ముఖ్యమంత్రి జగన్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో మణికుమార్, ఉమా చౌదరి, చిన్నిబాబు, రాజ్ కుమార్, జోసఫ్ కృపాకర్, డానియల్, సాల్మన్ రాజ్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న టిడిపి క్రిస్టియన్ విభాగం నాయకులు

చోడి యాజమాన్య పద్ధతులపై శిక్షణ

సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

ప్రజాశక్తి ఆనందపురం: చిరు ధాన్యాలు అభివృద్ధి - చోడి పంటలో యాజమాన్య పద్ధతులపై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం మండల కాంప్లెక్స్‌లోని వెలుగు సమావేశ మందిరంలో నిర్వహించారు. జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ పథక సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆశా దేవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చోడి పంటలో రైతులు మేలైన యాజమాన్య పద్ధతులను అనుసరించి అధిక దిగుబడిని సాధించేందుకు ఆర్‌బికె స్థాయి అధికారులు కృషి చేయాలన్నారు. ఎద పద్ధతిలో కాకుండా ఉడుపు పద్ధతిలో పండిస్తే ఎక్కువగా పిలకలు తొడిగి అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. చోడి పంటలో క్షేత్ర ప్రదర్శన చేస్తున్న 15 మంది రైతులకు ఆత్మ పథకం ద్వారా ఉపకరణాలు అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బి.విజయ్‌ప్రసాద్, వ్యవసాయ అధికారులు సిహెచ్.సంధ్య రత్న ప్రభ, ఎంవి.సింహాచలం, పి.శ్రీకాంత్, బి.శశికళ, స్థానిక రైతులు పాల్గొన్నారు.

గీతం ఆటోమొబైల్ అప్లికేషన్ శిక్షణ ముగింపు

ప్రజాశక్తి -మధురవాడ : ఇంజినీరింగ్, సైన్స్ పరిశోధనలను ప్రోత్సహించడానికి అధ్యాపకులలో, విద్యార్థులలో అవగాహన పెంచడానికి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ద్వారా నిర్వహిస్తున్న "స్తుతి" కార్యక్రమంలో భాగంగా అధ్యాపకులకు నిర్వహిస్తున్న "అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ మెథడ్స్ ఫర్ ఆటోమొబైల్ అప్లికేషన్స్" శిక్షణ మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎయిు మెరైన్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ వివిఎస్.ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పూర్తిచేసుకున్నవారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధ్యాపకులు నిరంతర అధ్యయనం ద్వారా నైపుణ్యాలను పెంచుకోవాలని, అందుకు "స్తుతి" వంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని చెప్పారు. గీతం మెకానికల్ ఇంజినీరింగ్ అధిపతి ప్రొఫెసర్ వి.శ్రీనివాస్ మాట్లాడుతూ, గీతంలో జరుగుతున్న పరిశోధనలు ఆయన వివరించారు. ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ డాక్టర్ బళ్ళ శ్రీనివాసప్రసాద్ మాట్లాడుతూ, గీతం స్తుతి ప్రాజెక్టులో నిర్వహించిన శిక్షణకు 4 రాష్ట్రాలకు చెందిన 32 మంది హాజరయ్యారని తెలిపారు. అధ్యాపకులలో పరిశోధనా కాంక్షను పెంచడం స్తుతి ప్రాజెక్టు అంతిమ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ డి.శివప్రసాద్, డాక్టర్ వివిఎస్ఎన్.వెంకటరమణ, కార్యదర్శి డాక్టర్ పి.శ్రీనివాసరావు, డాక్టర్ సిహెచ్.శోభ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి -మధురవాడ : రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే వార్డులో తాగునీటి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత తెలిపారు. వార్డు పరిధిలోని స్వతంత్రనగర్, వైఎస్ఆర్ కాలనీ, సాయిరామ్ కాలనీలో జివిఎంసి నిధులతో మంగళవారం తొమ్మిది తాగునీటి బోర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వార్డు ప్రజలకు అవసరమైన రోడ్లు, పార్కుల ఏర్పాటు, తాగు నీటి సదుపాయం, డ్రైనేజీవ్యవస్థ, కల్వర్టులు ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కొండవాలు ప్రాంతాలలో నీటి సదుపాయంపై దృష్టిసారించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, స్థానిక కాలనీల పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

బోరును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ మొల్లి హేమలత

ఎన్‌సిసి స్పెషల్ క్యాంపునకు 'గాయత్రి' విద్యార్థి

ప్రజాశక్తి -మధురవాడ : రాజస్థాన్ జైసల్మేర్‌లో వచ్చే నెల 1 నుంచి 10వ తేదీ వరకు జరగనున్న ఎన్‌సిసి స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్‌లో పాల్గొనేందుకు గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ అండ్ పీజీ కోర్సుల కళాశాల బిబిఎ తృతీయ సంవత్సరం విద్యార్థి ఎస్.భాగ్యదీప్ ఎంపికైనట్లు ఆ విభాగాధికారి కెప్టెన్ ఆర్‌వి.అనంతరావు తెలిపారు. విశాఖపట్నం- 13 ఆంధ్రా బెటాలియన్ నుంచి భాగ్యదీప్ ఒక్కరే ఎంపికవడం విశేషమన్నారు. ఏపీతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతి సంప్రదాయాలపై క్యాంప్‌లో ప్రత్యేక ప్రసంగాలు చేసే అరుదైన అవకాశం భాగ్యదీప్‌కు దక్కిందన్నారు. ఈ సందర్భంగా భాగ్యదీప్‌ను ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.రజని అభినందించారు.

నేరాలు ఘోరాలు

750 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం

ప్రజాశక్తి- రావికమతం : మండలంలో దిడ్డి గ్రామంలో నాటుసారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు స్థానిక ఎస్ఐ ఉమామహేశ్వరరావు తెలిపారు. ముందస్తుగా అందిన సమాచారం దిడ్డి గ్రామ పరిసర ప్రాంతంలో దాడులు నిర్వహించి, నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన 750 లీటర్ల పులుపును గుర్తించి, ధ్వంసం చేశామన్నారు. ఈ సందర్భంగా సారాబట్టీలు వద్ద ఎవరూ లేరన్నారు. ఈ సందర్భంగా దీనిపై విచారణ చేపట్టి, నిందితులను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నాటుసారా తయారీ, అమ్మకాలపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న కార్పొరేటర్ మంగమ్మ

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి 7వ వార్డు పరిధిలోని మానం ఆంజనేయులు కాలనీలో రూ.17లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు ఆ వార్డు కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాలనీలోని సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. వార్డులోని పలు సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. వార్డు అభివృద్ధే తన ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకుడు పిళ్లా వెంకటరావు, వార్డు వైసిపి అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

ఎయిడ్స్‌పై అవగాహనకు వీధి నాటకం

ప్రజాశక్తి-పద్మనాభం : ఎయిడ్స్ నియంత్రణపై రెడ్డిపల్లి రామాలయ ప్రాంగణంలో కళాబృందాల ద్వారా వీధి నాటకాన్ని మంగళవారం ప్రదర్శించారు.. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ ప్రదర్శన ప్రజలను ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింకు వర్కర్స్ స్కీం సభ్యులు ఎం.జ్యోతి, రెడ్డిపల్లి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు హార్లిక్స్ ప్యాకెట్ల పంపిణీ

ప్రజాశక్తి- భీమునిపట్నం : మండలంలోని మజ్జివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న 130 మంది విద్యార్థులకు చిప్పాడ దివీస్ ఆధ్వర్యాన రూ. 1,30,380 విలువైన హార్లిక్స్, తాగునీటి బాటిళ్లు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఎం పట్నాయక్, ఉపాధ్యాయులు, సిఎస్ఆర్ అధికారి సురేష్ కుమార్, శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

హార్లిక్స్ ప్యాకెట్లతో విద్యార్థులు

అర్హులందరికీ ఇళ్లు

'ఉత్తరం' సమీక్షలో కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి-సీతమ్మధార, కంచరపాలెం : అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. మాధవధారలోని మాధవస్వామి కల్యాణ మండపంలో ఉత్తర నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనుల పురోగతిపై జివిఎంసి కమిషనర్ రాజాబాబు, నెడ్ క్యాప్ చైర్మన్ కెకె.రాజు, డిప్యూటీ మేయర్ కె.సతీష్, అధికారులతో కలెక్టర్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో చాలా పనులు దీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని నెడ్ క్యాప్ చైర్మన్ కెకె.రాజు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. సుమారు 27 సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తమ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వైఎస్ఆర్ ఇళ్ల పథకంలో అర్హత ఉండి ఇల్లు మంజూరు కానట్లయితే దరఖాస్తు చేసిన 90 రోజులలో తప్పక మంజూరు చేస్తామని చెప్పారు. స్థానిక సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఖాళీగా ఉన్న వాలంటీర్లను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే జెఎన్ఎన్‌యుఆర్ఎం, వాంబే కాలనీ ఇళ్లకు మరమ్మత్తులు చేపడతామన్నారు. గతంలో దరఖాస్తు చేసిన వారికే అర్హత మేరకు టిడ్కో ఇళ్ల మంజూరు అవుతాయన్నారు.

నెడ్ క్యాప్ చైర్మన్ కెకె.రాజు మాట్లాడుతూ, ఉత్తర నియోజకవర్గంలో కొండవాలు ప్రాంతాలు అధికంగా ఉన్నాయని, రిటైనింగ్ వాల్స్ నిర్మించాలని కోరారు. వార్డుల్లో పలు చోట్ల వీధి దీపాలు వెలగటం లేదని తెలిపారు. పలు వార్డులలో రోడ్లు, కాలువలు, రోడ్ల వెడల్పు, రైతు బజార్లు ఏర్పాటు, జూనియర్ కాలేజీ మంజూరు, సచివాలయ సమస్యలను వివరించారు.

జివిఎంసి కమిషనర్ రాజాబాబు మాట్లాడుతూ, సమస్యల పరిష్కారానికి అధికారులందరూ కృషి చేయాలన్నారు. వివిధ వార్డుల నుంచి వచ్చిన ప్రజలు పలు సమస్యలతో కూడిన వినతులను జిల్లా కలెక్టరుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్‌రెడ్డి, జివిఎంసి స్టాండింగ్ కమిటీ చైర్మన్ బాణాల శ్రీను, కార్పొరేటర్ ఆర్.వెంకటరమణ, రెవెన్యూ, హౌసింగ్, ఆర్ అండ్ బి, వైద్య ఆరోగ్య, దేవాదాయ, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉత్తర నియోజకవర్గ సమస్యలపై సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ మల్లికార్జున

చనిపోతూ ముగ్గురికి బతుకు

ప్రజాశక్తి-గాజువాక : తాను చనిపోతూ మరో ముగ్గురి ప్రాణాలను ఓ రైతు కాపాడారు. దీనికి సంబంధించి జీవన్‌ధాన్ కమిటీ సభ్యుల కథనం ప్రకారం... అనకాపల్లి జిల్లా కశింకోట మండలం సుందరయ్యపేట శివారు ఆనందపురం గ్రామానికి చెందిన బుర్రెడ్డి చిన్నోడికి మెదడులో రక్తం గడ్డకట్టడంతో ఈ నెల 25వ తేదీన స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం కిమ్స్ ఐకాన్ హాస్పిటల్‌కి తరలించారు. అతన్ని రక్షించడానికి మూడు రోజుల పాటు వైద్యులు శ్రమించారు. కానీ దురదృష్టవశాత్తూ మంగళవారం బ్రెయిన్ డెడ్ అయ్యారు. దీంతో మృతుని భార్య, కుమారుడు, బంధువులకు అవయవదానంపై గ్రామ ప్రెసిడెంట్, కిమ్స్ ఐకాన్‌లోని అవయవదాన సమన్వయ కర్తలు అవగాహన కల్పించారు. వారి అంగీకారంతో కిడ్నీలు, లివర్ దానం చేశారు. చనిపోతూ మరో ముగ్గురి జీవితాల్లో వెలుగులు నింపినందుకు ఆనందంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక ప్రజలు వారి కుటుంబ సభ్యులను అభినందించారు. జీవన్‌ధాన్ ఆధ్వర్యాన అవసరం ఉన్నచోటికి లివర్, కిడ్నీలను తరలించారని జీవన్ దాన్ కమిటీ సభ్యులు తెలిపారు.

607వ రోజుకు జెఎసి దీక్షలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విభజన హామీలను అమలు చేయని ప్రధాని మోడీ విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయంలోనూ మోసగిస్తున్నారని సిఐటియు ఆరిలోవ జోన్ కార్యదర్శి వి.నరేంద్ర కుమార్ అన్నారు. మోడీ మోసాన్ని ముఖ్యమంత్రి జగన్ ఇప్పటికైనా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన రిలే దీక్షలు మంగళవారానికి 607వ రోజుకు చేరాయి. దీక్షల్లో సిఐటియు ఆరిలోవ జోన్ అధ్యక్షులు పి.శంకరరావు, వి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలన్నారు.

రికార్డు స్థాయిలో ఇళ్ల స్థలాల పంపిణీ

ప్రజాశక్తి-పెందుర్తి : చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేశామని గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. పెందుర్తి మండలం రాంపురం వైసిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 లక్షల మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు అందజేసిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందిస్తుండటంతో ప్రతిపక్ష నేతలు ఓర్వలేకపోతున్నారని తెలిపారు. ప్రజల మనుషులను దోచిన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని ప్రశంసించారు. జనసేన, టిడిపి నాయకుల మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చిన వైసిపి మళ్లీ ప్రజల ముందుకు వెళ్లుందని తెలిపారు. వికేంద్రీకరణ వల్ల ప్రజలకు మంచి పరిపాలన అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అదీప్‌రాజ్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దేవి సొంబ, నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి అజయ్ రాజ్, నాయకులు నక్క కనకరాజు, ఆదిరెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.

సిబిసిఎన్‌సి, ఎస్‌డబ్ల్యు స్థలాలను కాపాడండి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సిబిసిఎన్‌సి, సోషల్ వెల్ఫేర్ స్థలాలను కాపాడి, అక్రమంగా ఇచ్చిన టిడిఆర్, ప్లాన్‌లను రద్దు చేయాలని జనసేన నాయకులు కోన తాతారావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉదయం ఆయా స్థలాలను జనసేన నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సోషల్ వెల్ఫేర్ స్థలం కనిపించడం లేదన్నారు. వైసిపి ఎంపీ ఎంవివి.సత్యనారాయణ, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ జీవీ కలిసి కబ్జా చేశారని ఆరోపించారు. పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

చినప్పలనాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి-పెందుర్తి: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శరగడం చినప్పలనాయుడుకు పెందుర్తి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేగి శ్రీనివాసరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఉదయం ఆయన నివాసానికి వెళ్లి సత్కరించారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసిపి పరిశీలకునిగా నియమితులైన సందర్భంగా అప్పలనాయుడుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసర అప్పారావు, ఎమ్.చిట్టిబాబు, అవగడ్డ సోమనాయుడు, శరగడం అప్పారావు, రాజు, అప్పలనాయుడు, ఎస్.కృష్ణ, వేగి బుజ్జి, సూరప్పారావు, ప్రకాశరావు పాల్గొన్నారు.

చినప్పలనాయుడుకు శుభాకాంక్షలు తెలుపుతున్న శ్రీనివాసరావు తదితరులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఆనంద్‌కుమార్

ప్రజాశక్తి - ములగాడ : జివిఎంసి 61వ వార్డు పరిధిలో పలు అభివృద్ధి పనులకు వైసిపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆర్థిక సామాజిక అభ్యున్నతికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. 61వార్డు పరిధి పల్లి వీధిలో రూ.34 లక్షలతో నిర్మించతలపెట్టిన సిమెంట్ రోడ్లు, డ్రెయిన్లు తదితర పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొణతాల సుధాజగన్మోహనరావు, పిలకా రామ్మోహన్‌రెడ్డి, బోగవెల్లి నాగభూషణం, దాడి సత్యనారాయణ, 90వ వార్డు నాయకులు నమ్మి శ్రీను, కొల్లి నూకరెడ్డి, చట్టి నూకరాజు, కర్రి బాలు, భూషా అప్పలరెడ్డి, పాండు, శ్రీనివాసరావు, దాసర రవి, మల్ల వాసు, సి హెచ్.ఎ.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. జివిఎంసి 59వ వార్డులో ఆధునికీకరించిన 1086331, 1086332 సచివాలయాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ, ప్రజల జీవన ప్రమాణ స్థాయిలను, బడుగు బలహీన వర్గాల ఆర్థిక సామాజిక అభ్యున్నతికి వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీలో ఎన్‌టిఆర్ సుజల ప్లాంట్ మరమ్మత్తుల నిమిత్తం ఆనంద్‌కుమార్ సొంత నిధులు రూ.60 వేలు ఖర్చుచేసి బాగుచేయటంతో ఆయనకు వార్డు కార్పొరేటర్, వార్డు పార్టీ ఇన్‌ఛార్జి, కాలనీవాసులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుర్రె పూర్ణ శ్రీ, నాయకులు సురేష్‌యాదవ్, పొట్టి మూర్తి, రేవళ్ల సత్యనారాయణ, మీసాల పెంటారావు, స్పందన బాబూరావు, సంపత్, కిరణ్, నమ్మి శ్రీను, అమరావతి, గౌరిరెడ్డి, సన్యాసిరావు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి -కంచరపాలెం : జివిఎంసి 53వ వార్డు పరిధి సాయినగర్‌లోని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం హుండీని ఆలయ ఈవో ప్రసాద్ సమక్షంలో మంగళవారం లెక్కించారు. రూ.1,00,408 ఆదాయం వచ్చినట్లు ప్రసాద్ వెల్లడించారు. లెక్కింపును ఆలయ ప్రధాన అర్చకులు అందుకూరి శివాజీ శర్మ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు లోకనాథ్ పాత్ర, వైసిపి నాయకులు ఈదుల రామారావు, రామలక్ష్మి పాల్గొన్నారు.

రాప్తాడు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి : పల్లా

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్ల అనంతపురం జిల్లా రాప్తాడు వైసిపి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి, అతని సోదరుడు అసభ్యంగా మాట్లాడారని, వెంటనే క్షమాపణ చెప్పాలని టిడిపి విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్థిక నేరగాడైన జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవడం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు వాటిల్లుతోందని అన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.నజీర్, భీమిలి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు పాల్గొన్నారు.

త్రివిధ దళాల పతాక దినోత్సవానికి విరాళాల సేకరణ

ప్రజాశక్తి-విశాఖపట్నం : త్రివిధ దళాల పతాక దినోత్సవం డిసెంబర్ 7న నిర్వహిస్తున్న సందర్భంగా విద్యార్థుల నుంచి స్వచ్ఛందంగా విరాళాలను సేకరించే కార్యక్రమం ప్రారంభించారు. దీనిలో భాగంగా మంగళవారం ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌ను జిల్లా సైనిక సంక్షేమ అధికారి జి.సత్యానందం కలిసి త్రివిధ దళాల పతాక దినోత్సవం వివరాలు తెలియజేస్తూ లేఖను అందించారు. ప్రతి సంవత్సరమూ విద్యార్థుల నుంచి స్వచ్ఛందంగా రూ.10 చొప్పున విరాళం సేకరించి, వీటిని యుద్ధంలో అమరులైన, వికలాంగులైన సైనిక కుటుంబాల సంక్షేమానికి వినియోగిస్తున్నట్లు తెలిపారు. దీనికి ఏయూ విద్యార్థుల నుంచి విరాళాలు సేకరించి అదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏయూ రక్షణ రంగాల విద్యా కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ ఉజ్వల్‌కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.

పిసిసి అధ్యక్షులుగా రుద్రరాజు నియామకంపై హర్షం

ప్రజాశక్తి-పెందుర్తి : పిసిసి అధ్యక్షులుగా రుద్రరాజును నియమించడంపట్ల కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు విన్నకోట రాము, జిల్లా కాంగ్రెస్ నేత ఆర్‌ఆర్.నాయుడు, నాయకులు రామనాయుడు, భానుమూర్తి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 95వ వార్డు పరిధి చీమలపల్లిలోని అంధుల పాఠశాలలో కాంగ్రెస్ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం విన్నకోట రాము మీడియాతో మాట్లాడుతూ, రుద్రరాజుకు రాజకీయ అనుభవం ఉందని, ఆయన అడుగుజాడల్లో నడుస్తామని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతానికి తామంతా ఐక్యంగా కృషి చేస్తామని చెప్పారు. రాహుల్‌గాంధీ పాదయాత్రకు విశేష స్పందన వస్తుందన్నారు. ప్రజలపై బిజెపి అనేక భారాలు మోపిందని విమర్శించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని పేర్కొన్నారు.

అంధ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హింస లేని సమాజాన్ని నిర్మిద్దాం

ఐద్వా జిల్లా కార్యదర్శి అరుణ

ప్రతిజ్ఞ చేస్తున్న సామ్రాజ్యం, అరుణ, తరుణ్ తదితరులు

ప్రజాశక్తి-అనకాపల్లి

మహిళలపై హింస లేని సమాజాన్ని నిర్మిద్దామని, సమానత్వ సాధనకై పయనిద్దామని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్.అరుణ అన్నారు. స్థానిక ఎఎంఎఎల్ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఐద్వా, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హింస, అత్యాచారాలు పెరగడానికి మద్యం, మత్తు పదార్థాలు ప్రధాన కారణమని, వాటిని అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు తరుణ్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే తల్లిదండ్రులు ఆడ మగ తేడా లేకుండా సమానంగా పెంచాలన్నారు. మహిళలు ఆత్మ రక్షణపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ జె.సామ్రాజ్యం మాట్లాడుతూ పాఠ్యపుస్తకాల్లో సమానత్వ భావాలను పెంపొందించే అంశాలను చేర్చాలన్నారు. ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సుభాషిణి మాట్లాడుతూ మహిళలను కించపరిచి ప్రసంగించిన రాందేవ్ బాబా, గరికపాటిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జి తనూజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలపై హింసను అరికట్టాలి

పరవాడ : మహిళల మీద హింసను అరికట్టాలని ఐద్వా జిల్లా అధ్యక్షులు పి.మాణిక్యం అన్నారు. పరవాడ బాలికల కాలేజీలో ప్రిన్సిపల్ ఎస్.లలిత కుమారి ఆధ్వర్యంలో 90 మంది పిల్లలతో మంగళవారం సదస్సు నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాణిక్యం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉన్నా, అత్యాచారాలు వరకట్న వేధింపులు, బాల్యవివాహాలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు లీల, రేవతి, లక్ష్మి, రోహిణి తదితరులు పాల్గొన్నారు

పరవాడలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రవి తదితరులు

మహిళలపై లైంగిక వేధింపులు, దాడులు అరికట్టాలి : కలెక్టర్ రవి

ప్రజాశక్తి- అనకాపల్లి

మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, అత్యాచారాలు, దాడులను అరికట్టాలని కలెక్టర్ రవి పఠాన్ శెట్టి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయిలో అవగాహన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలన్నారు. మహిళలు, బాలల సంరక్షణకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఈనెల 25 నుంచి డిసెంబర్ 10 వరకు జరుగుతున్న అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం మహిళలు బాలల సంరక్షణకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెసి కల్పనా కుమారి, డిఆర్ఓ వెంకటరమణ, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీపతి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సాధించిన మెడల్స్ చూపుతున్న విద్యార్థులు

కుస్తీ పోటీల్లో డిపిఎన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కశింకోట : కొయ్యూరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మంగళవారం జరిగిన ఉమ్మడి జిల్లాల కుస్తీ పోటీలలో కశింకోట డిపిఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. అండర్-17 బాలుర ఫ్రీ స్టైల్ 60కేజీల విభాగంలో కె.దిలీప్ స్వర్ణపతకం, అండర్-14 బాలుర 57 కేజీల విభాగంలో ఎన్.నవీన్ స్వర్ణ పతకం, 35 కేజీల విభాగంలో బి.రోహిత్ రజిత పతకం సాధించినట్లు పాఠశాల హెచ్ఎం ఎ.శ్రీధర్ రెడ్డి తెలిపారు. స్వర్ణ పతకం సాధించిన విద్యార్థులు చిత్తూరు జిల్లాలో త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పీడీ వి.ప్రభాకరరావు చెప్పారు. ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల విద్యా కమిటీ ఛైర్మెన్ బి.దీప, ఉపాధ్యాయులు అభినందించారు.

పోలీసులు ప్రజలతో మమేకం కావాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : పోలీసులు ప్రజలతో మమేకమై పోలీస్ శాఖ సేవలను కొనసాగించాలని కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి, ఎస్పీ గౌతమి శాలి పిలుపునిచ్చారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో మంగళవారం అవేర్నెస్ క్యాంపెయిన్ వాహనాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు హింస, సైబర్ నేరాలు, మహిళల రక్షణ, చైల్డ్ అబ్యూస్, బాల్య వివాహాలు వంటి అంశాలపై ప్రజలను జాగ్రత్త పరిచేందుకు ఈ వాహనాన్ని వినియోగించాలని సూచించారు. ఎస్పీ గౌతమీశాలి మాట్లాడుతూ జిల్లాలోని పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో, పాఠశాలలు, కళాశాలలో పోలీస్ శాఖ సేవల గురించి ఈ వాహనం ద్వారా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. లాడ్జిలు, హోటళ్లలో నేరాలు జరిగితే తక్షణమే సూపర్ వ్యూ సిస్టం ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైనా మొబైల్ పోగొట్టుకుంటే 9505200100 యాప్ ద్వారా తిరిగి మొబైల్ పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎస్పి విజయభాస్కర్, ఎస్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగాలతో మేలు

ప్రజాశక్తి-అనకాపల్లి : పంట కోత ప్రయోగాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అర్థ గణాంక శాస్త్ర సంయుక్త సహాయ సంచాలకులు ఆయేషా అన్నారు. మండలంలోని తుమ్మపాల గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి రంగాచారి ఆధ్వర్యంలో పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయేషా మాట్లాడుతూ పంట కోత ప్రయోగాలను బట్టి రైతుకు దిగుబడి పెరిగిందా తగ్గిందా అంచనా వేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అర్థ గణాంక శాఖ అధికారి భవాని, మండల గణాంక అధికారిని రజిని, ఏఈఓ శ్రీనివాస్, వీఏఏ మనీషా పాల్గొన్నారు.

ఆందోళనలో పాల్గొన్న నిర్వాసితులు

30వ రోజుకు నేవీ నిర్వాసితుల ఆందోళన

ప్రజాశక్తి-రాంబిల్లి : తమ సమస్యలపై నేవల్ బేస్ నిర్వాసితులు నేవీ గేటు ముందు చేస్తున్న ఆందోళన మంగళవారం నాటికి 30వ రోజుకి చేరింది. ఎనిమిది గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నేవీ బేస్ నిర్వాసితుల జెఎసి నాయకులు మాట్లాడుతూ నేవీ వలన సర్వం కోల్పోయిన తమను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, జీవన భృతి కల్పించాలని, పెండింగ్ ప్యాకేజీలు అందజేయాలని, తమ న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

సర్పంచుల హక్కులను హరిస్తున్న ప్రభుత్వం

ప్రజాశక్తి- కె.కోటపాడు : సర్పంచుల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం హరిస్తుందని టిడిపి మండల అధ్యక్షులు రొంగలి మహేష్ ఆరోపించారు. సర్పంచుల హక్కుల కోసం వెంకటేశ్వరస్వామికి విన్నవించుకోవడానికి వెళ్తున్న పలువురు సర్పంచులను ఎక్కడికక్కడ పోలీసులు అడ్డగించి అరెస్టు చేయడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. వెంకటేశ్వర స్వామిని వేడుకొనే హక్కు కూడా పంచాయతీ సర్పంచులకు లేదా? అని ప్రశ్నించారు. శాంతియుతంగా నిరసన తెలిపినా పాలకులు సహించలేక పోతున్నారన్నారు.

ఫిష్ మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షునిగా షేక్ రసూల్

ప్రజాశక్తి -వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది ఫిష్ మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షుడిగా షేక్ రసూల్, ఉపాధ్యక్షునిగా టి.మనోహర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో సంఘం సభ్యులు నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. నూతన కార్యవర్గ సభ్యుల చేత పంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించారు. తనకు సహకరించిన ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, జడ్పిటిసి దొండా రాంబాబు, ఉప సర్పంచ్ దాడి సూరినాగేశ్వరరావుకు రసూల్ కృతజ్ఞతలు తెలిపారు.

1, 2 తేదీల్లో వడ్డాది బ్రిడ్జి సమస్యపై దీక్షలు

ప్రజాశక్తి-వడ్డాది : వడ్డాది బ్రిడ్జిని పునర్నిర్మించాలని కోరుతూ జనసేన పార్టీ ఆధ్వర్యాన డిసెంబర్ 1, 2 తేదీల్లో 48 గంటల నిరవధిక నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి పివిఎస్ఎన్ఎస్.రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బ్రిడ్జి కూలిపోవడంతో స్కూలు, కాలేజీ పిల్లలు, ప్రజలు, ఉద్యోగులు, ప్రయాణికులు, రైతులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు వేచలం విద్యార్థుల ఎంపిక

పోటీల్లో గెలుచుకున్న మెడల్స్ చూపుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-దేవరాపల్లి : వేచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 11 విభాగాలలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 22న ఉమ్మడి విశాఖ జిల్లా ఆంధ్ర యూనివర్సిటీలో జరిగిన పోటీలు అండర్-14 బాలుర విభాగంలో డి.గణేష్ 100 మీటర్లు, 200 మీటర్లు రన్నింగ్‌లోనూ, లాంగ్ జంప్‌లోనూ, కె.సాయి కార్తికేయ 80 మీటర్ల హాడిల్స్‌లోనూ, టి.రవిశంకర్ 5000 మీటర్ల నడకలోనూ, బి.చైతన్య లాంగ్ జంప్‌లోనూ, వి.ప్రవల్లిక హైజంప్‌లోనూ, ఎస్.రమ్య 200 మీటర్లు, 400 మీటర్లు రన్నింగ్‌లోనూ, 80 మీటర్ల హాడిల్స్‌లోనూ, కె.సౌజన్య 600 మీటర్ల రన్నింగ్‌లోనూ విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరందరూ డిసెంబర్‌లో శ్రీకాకుళంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల హెచ్ఎం డి.నరసింహమూర్తి తెలిపారు. 600 మీటర్ల రన్నింగ్ విభాగంలో సిహెచ్.మధు, 400 మీటర్ల హాడిల్స్‌లో వి.హరి ప్రసాద్ తృతీయ స్థానాలు సాధించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన ఆర్.తమ్ముడునాయుడును పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ రెడ్డి శ్రీనివాస్, రెడ్డి పరమేష్, సర్పంచ్ నాగిరెడ్డి శటారీనాయుడు, ఎంపీటీసీ రెడ్డి శ్రీలక్ష్మి బలరాం, హెచ్ఎం నరసింహమూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

లక్ష్యం దిశగా రిజిస్ట్రేషన్లు

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి బాలకృష్ణ

మాట్లాడుతున్న స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిఐజి బాలకృష్ణ

ప్రజాశక్తి-కె.కోటపాడు

2022 - 23 ఆర్థిక సంవత్సరంలో నూరు శాతం రిజిస్ట్రేషన్ల లక్ష్యాన్ని పూర్తి చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి జి.బాలకృష్ణ తెలిపారు. మంగళవారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాలో ఈ సంవత్సరం రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.2,585 కోట్లు లక్ష్యం నిర్దేశించగా, అక్టోబర్ నెలాఖరు నాటికి రూ.1646 కోట్లు ఆదాయం పొంది 66 శాతానికి చేరుకున్నట్లు చెప్పారు. కె.కోటపాడు సబ్ రిజిస్ట్రార్ పరిధిలో రూ.55 కోట్లు లక్ష్యం కాగా, నేటి వరకు రూ.32 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు. ఈ సంవత్సరం స్టాంపులు కొరత రానివ్వకుండా అనేక జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ప్రజలకు సేవలు మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామ సచివాలయాల వద్దే రిజిస్ట్రేషన్ల సౌకర్యం కల్పిస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న రిజిస్ట్రేషన్ల కార్యాలయాలు యథావిధిగా పనిచేస్తాయన్నారు. ప్రజలకు ఎక్కడ సౌకర్యంగా ఉంటే అక్కడ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. పరిస్థితులను బట్టి అప్పటికప్పుడు భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ల రుసుములు పెంచే అధికారం కమిషనర్‌కు మాత్రమే ఉందని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో స్థానిక సబ్ రిజిస్ట్రార్ బంగారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

డ్రెయినేజీ ఏర్పాటుకు కొలతలు

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని పరవాడపాలెం ఎన్‌టిఆర్ కాలనీలో డ్రైనేజీ నిర్మాణం కోసం మంగళవారం కొలతలు తీశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బలిజి మంగ మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజీ లేకపోవడంతో మురుగు నీరు నిల్వ ఉంటుందని, ఈ కాలువలు నిర్మాణం జరిగితే ఈ సమస్య తీరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బలిజి ముసలినాయుడు, గొంతిన శివబాబు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

బాలికల హాస్టల్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి - చోడవరం : చోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల వసతి గృహ సముదాయానికి మంగళవారం ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సంక్షేమ కార్యక్రమాలు వివక్ష లేకుండా అందిస్తుందన్నారు. విద్యా విధానాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో అత్యధిక నిధులు విద్యకు కేటాయిస్తుందని చెప్పారు. పిఎస్ పేట్‌లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్యామసుందర్, వైసిపి నాయకులు బొడ్డేటి సూర్యనారాయణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏడవక సత్యారావు, వైస్ ఎంపీపీ బి ఈశ్వరరావు, స్థానిక సర్పంచ్ బండి నూకాలమ్మ శ్రీనివాసరావు, ఓరుగంటి నెహ్రూ పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

మాట్లాడుతున్న యూనియన్ బ్యాంకు హెడ్ నటరాజ్

సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి- అనకాపల్లి : బ్యాంకింగ్ సైబర్ నేరాల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ నటరాజ్ పేర్కొన్నారు. స్థానిక రైతు భారతీ ఆడిటోరియంలో మంగళవారం జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నటరాజ్ మాట్లాడుతూ ఖాతాదారులు హక్కుల గురించి వివరించారు. ఖాతాదారుల సమస్యలు, అంబుడ్స్ మెన్ సేవలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ సత్యానందం, నాబార్డ్ డిడిఎం శ్రీనివాస్, ఏపీజీవీబీ రీజనల్ మేనేజర్ ఉదయ్ కిరణ్, డిఆర్డిఎ ఎపి ధర్మారావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

2వ రోజుకు అగ్రిగోల్డ్ బాధితుల ధర్మాగ్రహ దీక్షలు

ప్రజాశక్తి- అనకాపల్లి : అగ్రిగోల్డ్ బాధితుల డిపాజిట్లను పూర్తిగా చెల్లించాలని కోరుతూ స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్‌లోని కోడిగంటి గోవిందరావు విగ్రహం వద్ద అగ్రిగోల్డ్ బాధితులు చేపట్టిన ధర్మగ్రహ రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి రెండో రోజుకు చేరాయి. ఈ శిబిరాన్ని అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వైఎన్ భద్రం, అధ్యక్ష కార్యదర్శులు కరణం మాణిక్యాలరావు, మొల్లేటి గోపాల రమణ, దుర్గారావు, కె.శంకర్రావు, కోన లక్ష్మణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో అగ్రిగోల్డ్ బాధితుల డిపాజిట్లను చెల్లిస్తామని జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట తప్పడం వల్ల ఎంతోమంది అగ్రిగోల్డ్ బాధితులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టులు, కేసులు, కమిటీల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేయడం తగదన్నారు. సిపిఐ నాయకులు చెల్లూరి నాగరాజు, సిపిఎం నాయకులు గంట శ్రీరామ్, సిఐటియు నాయకులు తెలయ్యబాబు శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.

జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి

ప్రజాశక్తి-చోడవరం : వైఎస్.జగన్మోహన్ రెడ్డి పరిపాలనతో రాష్ట్రం అధోగతి పాలైందని మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్య బాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.మల్లునాయుడు ఆరోపించారు. స్థానిక వెలమ వీధి కళ్యాణ మండపంలో టిడిపి నియోజకవర్గ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. ముందుగా 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' అనే పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన ఏక పక్షంగా సాగుతోందని, ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ అవినీతి పరమావధిగా పాలన సాగుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బి.నాగ గంగాధర్, దేవర రవికుమార్, వియ్యపు అప్పారావు, వేగి శ్రీనివాసరావు, జి వెంకట సత్యనారాయణ, దేవరపల్లి వెంకట అప్పారావు, నాలుగు మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

500 ఘటాలతో కనకదుర్గమ్మ ఊరేగింపు

ప్రజాశక్తి -యలమంచిలి రూరల్ : మున్సిపాలిటీ పరిధి 22వ వార్డు అగ్రహారం గ్రామంలో మంగళవారం సాయంత్రం 500 ఘటాలతో శ్రీకనకదుర్గ అమ్మవారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు గొర్లె నానాజీ, నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.


పూజలు చేస్తున్న మాజీ ఎంపీ పప్పల చలపతిరావు తదితరులు

జన్నవరం హైస్కూల్ శానిటేషన్ వర్కర్‌ను

విధుల్లోకి తీసుకోవాలని మానవహారం

మానవహారం చేస్తున్న మిడ్డేమీల్స్ కార్మికులు, శానిటేషన్ వర్కర్లు

ప్రజాశక్తి-చోడవరం రూరల్ : మండలంలో జన్నవరం జెడ్పి హైస్కూల్‌లో ఆరేళ్లగా పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్ ఎ.వరలక్ష్మిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల సంఘం, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన స్థానిక కొత్తూరు జంక్షన్‌లో మంగళవారం మానవహారం చేపట్టారు. దీనికి ముందు స్థానిక ఎంఇఒ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజన పథకం నిర్వాహకుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు న్యాయం చేయాల్సిన గ్రామ సర్పంచ్, స్కూల్ కమిటీ చైర్మన్ అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఒక వృద్ధురాలి పొట్ట కొట్టి వాళ్ళ పొట్ట నింపుకోవడం సిగ్గు చేటన్నారు. స్కూల్ కమిటీ చైర్మన్ బాత్ రూముల కడుక్కుని బతికే వర్కర్‌ని తొలగించి తన భార్యను నియమించుకోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాధితురాలు వరలక్ష్మికి న్యాయం చేయాలని, లేకపోతే ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.బుచ్చిరాజమ్మ, అప్పియ్యమ్మ, చింతల్లి, అమీనా, శానిటేషన్ వర్కర్స్ వరలక్ష్మి, అచ్చియ్యమ్మ, దేవి, మేరీ, పరదేసమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడు ఎమ్మెల్యేపై ఎస్‌పికి ఫిర్యాదు

ఎస్‌పి గౌతమిశాలికి ఫిర్యాదు అందజేస్తున్న నాగజగదీష్ తదితరులు

ప్రజాశక్తి-అనకాపల్లి : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును చంపుతానని, బెదిరించడమే కాక టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఈనాడు రామోజీరావు, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ, టీవీ5 నాయుడు, సిపిఐ నేత రామకృష్ణను ఇష్టానుసారం దూషించిన రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి, ఆయన తమ్ముడు చంద్రశేఖర్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఎస్పీ గౌతమి శాలికి టిడిపి పార్లమెంటరీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ అధ్యక్షులు బుద్ధ నాగజగదీశ్వరరావు, కార్యదర్శి లాలం కాశీ నాయుడు, మాడుగుల నియోజకవర్గం ఇన్‌ఛార్జి పివిజి కుమార్, టిడిపి నాయకులు ధనాల విష్ణు చౌదరి, సూరే సతీష్, కోట్ని బాలాజీ, మల్ల గణేష్, గుర్రాల వాసు, బుద్ధ భువనేశ్వర్‌రావు, కుప్పిలి జగన్నోహన్, దాడి అప్పారావు, విల్లూరి రమణబాబు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మంత్రి అమర్‌నాథ్

రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని నాగ జగదీశ్వరరావు విమర్శించారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అమర్నాథ్ మంత్రిలా కాకుండా పోలీస్ బాస్‌లా వ్యవహరిస్తున్నారన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు చేస్తున్న దౌర్జన్యాలపై పోలీసులు స్పందిస్తుంటే మంత్రి అమర్నాథ్ తనకు తెలియకుండా తమ పార్టీ నాయకులు కార్యకర్తలపై చర్య తీసుకోరాదని హుకుం జారీ చేయడం దుర్మార్గమన్నారు. భూ కబ్జాలు, ఇసుక, గ్రావెల్, కంకర, ప్రభుత్వ భూములు కాజేయడం వెనుక మంత్రి అమర్నాథ్ ప్రమేయం ఉన్నట్టు అర్ధమవుతుందన్నారు.

అసైన్డ్ భూమి అన్యాక్రాంతంపై చర్యలేవీ?

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకన్న

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని చింతలపూడి పంచాయతీ శివారు వీరభద్రపేట సమీపంలో కోట్ల రూపాయలు విలువ చేసే సుమారు 10 ఎకరాల అసైన్డ్ భూమిని 99 సంవత్సరాల లీజు పేరుతో అన్యాక్రాంతం చేయడంపై రెవెన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న ప్రశ్నించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఈ భూమిని దేవరాపల్లి కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు మేనేజర్ వెంకట అప్పారావు భార్య అయిన కె.కోటపాడు మండలం గుల్లేపల్లికి చెందిన గొర్లె వెంకటలక్ష్మి పేరున స్థానిక గిరిజనులకు డబ్బు ఆశ చూపించి లీజుకు తీసుకొని పామాయిల్ తోట వేశారని తెలిపారు. దీనిపై మూడు వారాలు క్రితమే రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా కనీసం దర్యాప్తు కూడా చేయలేదన్నారు. ఈ లీజుకు రెవెన్యూ అధికారులు ఆమోదముద్ర వేసినట్లా? లేదంటే, మొద్దు నిద్ర పోతున్నారా? అని ప్రశ్నించారు. తక్షణమే ఈ భూమిని స్వాధీనం చేసుకొని తిరిగి పేద గిరిజనులకు అప్పగించాలని, ఉన్నతమైన ఉద్యోగంలో ఉంటూ అసైన్డ్ చట్టాన్ని ఉల్లంఘించి, భూమిని లీజుకు తీసుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడిన వెంకట అప్పారావుపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : మంత్రి అమర్‌నాథ్

ప్రజాశక్తి-అనకాపల్లి : కుల మత వర్గాలకు అతీతంగా అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని పరిశ్రమలు ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. మండలంలోని కూడేరు పంచాయతీ అల్లికానుడిపాలెంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. రూ.38 లక్షలతో నాడు నేడు పథకం కింద గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. చెట్టు నుంచి పడి కాళ్లు చచ్చుబడిన నానాజీకి వికలాంగుల పింఛన్ కోసం దరఖాస్తు చేయించారు. మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న ఆరేళ్ల చింతల ఆకాంక్షని ఆదుకోవాలని తల్లిదండ్రుల కోరడంతో త్వరలోనే ముఖ్యమంత్రి సర్వీపట్నం రానున్న నేపథ్యంలో అక్కడకు తీసుకురావాలని సూచించారు. ఆయన వెంట ఎంపిపి గొర్లి సూరిబాబు, వైసిపి నాయకులు దిలీప్ కుమార్, మళ్ల బుల్లిబాబు, మలసాల కిషోర్, సర్పంచ్ సిరిగిరిశెట్టి కృష్ణ మోహన్, తహశీల్దారు గంగాధర్ రావు, ఎంపీడీవో చంద్రశేఖర్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

గ్రావెల్ తవ్వకాల ప్రాంతాన్ని పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

గ్రావెల్ దందాపై చర్యలు తీసుకోకుంటే ఆందోళన

ప్రజాశక్తి-మునగపాక రూరల్ : గ్రావెల్ దందాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని టిడిపి మండల అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పాటిపల్లి రెవెన్యూ పరిధి చిన్నోడు పాలెం గ్రామ సమీపంలోని 112, 113 సర్వే నెంబర్లలో కొండను తవ్వి అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న ప్రాంతాన్ని మంగళవారం టిడిపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ జగనన్న కాలనీల పేరు చెప్పి అధికారులు, వైసీపీ నాయకులు కుమ్మక్కై గ్రావెల్‌ను ప్రైవేటు వ్యక్తులకు అమ్మి తమ జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. దీనిపై విజిలెన్స్, మైనింగ్ శాఖ అధికారులు తక్షణమే విచారణ జరిపి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సబ్బి శ్రీనివాసరావు, కొయ్య రమణ, ఎర్ర రాము పొలమరశెట్టి మురళి, బొడ్డేడ మహేష్ పాల్గొన్నారు.

విద్యాసామగ్రి అందజేత

ప్రజాశక్తి-కశింకోట : మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు భాగంగా ఐదో రోజు మంగళవారం మండలంలోని బయ్యవరం జెడ్పీ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల మెటీరియల్, ప్లాంక్స్, అట్లాస్ మ్యాప్ పాయింటింగ్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ, నాయకులు ఉగ్గిన రమణమూర్తి, వేగి గోపికృష్ణ, సిదిరెడ్డి శ్రీనివాసరావు, కలగా సోమేశ్వరరావు, సిద్ధిరెడ్డి సూర్యనారాయణ, ఉల్లింగల రమేష్, జెర్రిపోతుల నూకునాయుడు, గొంతిన గంగాధర్, గొల్లవిల్లి ప్రవీణ్, శెట్టిపల్లి అప్పలనాయుడు, గుమ్మాల మాణిక్యం పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని వినతి

ప్రజాశక్తి - పరవాడ : నిరుపేదలకు ఇచ్చిన అసైన్డ్ భూమి చేతులు మారి, జిరాయితీగా మారిన నేపథ్యంలో ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని ముత్యాలమ్మపాలెం మాజీ ఎంపీటీసీ చింతకాయల అమ్మోరు మంగళవారం తహశీల్దారు వి.ప్రకాష్ రావుకు వినతిపత్రం అందజేశారు. ముత్యాలంపాలెం సర్వే నెంబరు 311/3ఎలో 4.20 ఎకరాల ప్రభుత్వ భూమిని నిరుపేదల కేటగిరీలో చొక్కా అప్పన్న కుమారుడు పెద్ద స్వాములకు డి.ఫారం పట్టా మంజూరు చేయగా, ఆ భూమి అమ్మకం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ముత్యాలమ్మపాలెం గ్రామానికి చెందిన బోండు అచ్చియ్య వగైరాలు 2021 డిసెంబర్ 12న పూరోణీ రాయించుకొని జిరాయితీగా మార్పు చేయించినట్లు రికార్డులలో నమోదు చేసి ఉందని పేర్కొన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ప్రజాప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా చూడాలని ఆయన కోరారు.

వరి కోత యంత్రాలతో ఖర్చు, సమయం ఆదా

ప్రజాశక్తి-సబ్బవరం : వరికోత యంత్రాలను వినియోగించడం వలన సమయం, ఖర్చు ఆదా అవుతుందని మండల వ్యవసాయాధికారి పోతల సత్యనారాయణ అన్నారు. మండలంలోని అమృతపురం గ్రామంలో వరికోత యంత్రాన్ని వినియోగించి వరి కోతను కోసి రైతులకు అవగాహన కల్పించారు. ఎకరా వరిపంటను కేవలం గంటన్నరలో కోయడమే కాకుండా, సమయం, కూలీల సంఖ్య, ఖర్చు ఆదా అవుతుందన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రంలో రైతులను గ్రూపులుగా చేసి కస్టమ్ హైరింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి, 40శాతం రాయితీపై యంత్రాలు, పనిముట్లు ఇప్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు చీపురుపల్లి సూర్యనారాయణ, వ్యవసాయ సహాయకులు భావన పాల్గొన్నారు.

యంత్రం ద్వారా వరి చేను కోయడాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కొత్తకోటలో రోడ్డు విస్తరణ గుబులు!

- వంద అడుగుల విస్తరణకు సన్నాహాలు
- ఇప్పటికే ప్రారంభమైన పనులు
- రోడ్డుకిరువైపులా చెట్లు తొలగింపు
- పనులకు సహకరించాలని వినతి

ప్రజాశక్తి -కొత్తకోట : భీమునిపట్నం -నర్సీపట్నం (బిఎన్ రోడ్డు)రహదారి విస్తరణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కొత్తకోటలో బిఎన్ రహదారికి ఇరువైపులా ఉన్న నివాసితుల్లో గుబులు మొదలైంది. ఎప్పటి నుంచో ట్రాఫిక్ ఇబ్బందులు పడుతున్న వాహనదారులకు తీపి కబురు వచ్చింది. నర్సీపట్నం నుంచి సబ్బవరం వరకూ రహదారి విస్తరణకు ఆర్అండ్బి అధికారులు ఇప్పటికే సర్వే పనులు పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక అందించారు. ప్రభుత్వం న్యూడెవలప్‌మెంట్ బ్యాంకు(ఎన్‌డిబి) నుంచి రోడ్డు విస్తరణ పనులకు నిధులు మంజూరు చేశారు. దీంతో విస్తరణ పనులు చేపట్టేందుకు సంబంధిత అధికారులు ఇప్పటికే సమాయత్తమయ్యారు. ఇందులో భాగంగానే రహదారికి రెండు వైపులా ఉన్న ఏళ్లనాటి చెట్లను ఇప్పటికే తొలగి స్తున్నారు. శిథిలమైన మదుముల నిర్మాణం చేపట్టారు . రహదారి విస్తరణకు సహకరించాలని పలు గ్రామాల ఆర్అండ్బి శాఖ అధికారులు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. మేజర్ పంచాయతీ కొత్తకోటలో గత 20 ఏళ్ళుగా రహదారి విస్తరణ జరగలేదు. 20 ఏళ్ళ కిందట ఆర్ అండ్ బి శాఖ అధికారులు రహదారి అభివృద్ధికి ం సర్వే చేసి మార్కింగ్ చేశారు. రావికమతం, మేడివాడ, దొండపూడి, రోలుగుంట గ్రామాలలో రెండు పర్యాయాలు విస్తరణ పనులు జరిగినా, కొత్తకోటలో మాత్రం పలు కారణాలతో ఇప్పటివరకు జరగలేదు. విస్తరణ పనులు ఇకపై జరగవు అంటూ వదంతులు వ్యాపించడంతో ధీమా పడిన గ్రామస్తులు, విస్తరణ కోసం మార్కింగ్ చేసినప్పటికీ పట్టించుకోకుండా రహదారికి ఇరువైపులా స్థలాలను కొనుగోలు చేసి కొత్తగా దుకాణ సముదాయలు , నూతన గృహాలు నిర్మాణాలను లక్షలు వెచ్చించి చేపట్టారు. ఇప్పుడు పూర్వపు మార్కింగ్‌కు లోబడి కొత్తకోటలో వంద అడుగులు విస్తరణకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు..ఈ నేపథ్యంలోనే నర్సీపట్నం ఆర్అండ్బి డిఇఇ వేణుగోపాలరావు, మండల తహసీల్దార్ మహేశ్వరరావు ఇటీవల గ్రామ పెద్దలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రహదారి విస్తరణ అవసరాన్ని వివరించి, గ్రామస్తులు సహకరించాలని కోరారు. అయితే 100 అడుగులు కాకుండా, కొత్తకోటలో 80 అడుగులకు పరిమితం చేయాలని స్థానికులు గ్రామ పెద్దల ద్వారా చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పై ఒత్తిడి చేస్తున్నారు. అయితే ఇది ఎంతవరకు జరుగుతుందో చూడాలి.

రోడ్డు విస్తరణలో ఇరువైపులా చెట్లను తొలగిస్తున్న అధికారులు

లోవోల్టేజీ సమస్యకు పరిష్కారం

సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎఇ

ప్రజాశక్తి -కొత్తకోట : రావికమతం మండలం చీమ పాడు శివారు వలసలపాలెం గిరిజన గ్రామంలో కొన్నాళ్లుగా నెలకొన్న లోవోల్టేజీ సమస్య నివారణకు గ్రామంలో సింగిల్‌ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. గ్రామంలో 15గిరిజన కుటుంబాలు జీవిస్తుండగా, వారంతా కొన్నాళ్లుగా విద్యుత్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సర్పంచ్ వంజరి గంగరాజు వినతి మేరకు విద్యుత్ శాఖ ఎఇ నందన్ స్పందించి, సింగిల్‌ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, లైన్‌మ్యాన్ గోపాల్ పాల్గొన్నారు.

సర్వే వేగవంతానికి చర్యలు

స్వామిత్వ సర్వేను పరిశీలిస్తున్న డిటి శంకరరావు

ప్రజాశక్తి.. మాకవరపాలెం : మండలంలో స్వామిత్వ సర్వేను వేగవంతం చేయాలని డిటి శంకరరావు సూచించారు. మంగళవారం తూటిపాల గ్రామంలో స్వామిత్వ సర్వేను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వామిత్వ సర్వే ద్వారా గ్రామాల్లో గ్రామకంఠం, ఖాళీ స్థలాలు ప్రభుత్వం భూముల్లో నిర్వహిస్తున్న ఇళ్ల నిర్మాణాలు వంటి వాటిపై ఒక అవగాహన వస్తుందన్నారు. ప్రభుత్వస్థలాల్లో ఇళ్ల నిర్మాణాలున్న వారిని గుర్తించి హక్కు పత్రాలు మంజూరు చేస్తామని తెలిపారు ఈ నేపథ్యంలోనే గ్రామాల్లో సర్వే జరుగుతోందన్నారు. కార్యక్రమంలో గోపాలకృష్ణ పాల్గొన్నారు

ముమ్మరంగా వరి కోతలు

పలు గ్రామాల్లో సాగుతున్న వరి కోతలు

ప్రజాశక్తి-మాకవరపాలెం: వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండడంతో మండలంలోని పలు గ్రామాల్లో వరికోతలు మొదలుపెట్టారు. మాకవరపాలెం, తామరం, కొండల అగ్రహారం, గి డుతూరు, బయ్యవరం, మల్లవరం. గ్రామాల్లో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి, కొద్దిరోజుల క్రితం అల్పపీడన ప్రభావంతో వాతావరణం కాస్తా ఇబ్బంది కలిగించినా, రెండు రోజులుగా ఎండలు కాస్తుండడంతో రైతులు వరి కోతలపై దృష్టి సారించారు.

తాగునీటి సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యం

ప్రజాశక్తి - మాడుగుల: తాగునీటి కోసం కొన్నేళ్లుగా గిరిజనులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయమని సిపిఎం నేతలు ఆరోపించారు. మండలంలోని అవురువాడ పంచాయతీ సీతబందలు గ్రామాన్ని మంగళవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు డి వెంకన్న, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భవాని సందర్శించారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ, గ్రామంలో రక్షిత మంచినీటి పథకం మరమ్మతులకు గురైందని, మోటార్ పనిచేయకపోవడంతో కొన్నేళ్లుగా తాగునీటికి జనం అవస్థలు పడుతున్నార్నారు. దీనిపై సాంకేతిక కారణాలు చూపుతూ ఏళ్లగా అధికారులు కాలయాపన చేస్తున్నారు తప్ప, సమస్య పరిష్కారానికి ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. గ్రామంలోని బోర్లు సైతం పనికిరాకపోవడంతో సమీపంలో ఉన్న గ్రానైట్ క్వారీ దగ్గరకు వెళ్లి మంచినీళ్లు తెచ్చుకుంటున్నారని అన్నారు. 50 కుటుంబాలున్న గ్రామంలో జనం కొన్నేళ్లుగా తాగునీటికి అవస్థలు పడుతున్నా, అధికారులకు చీమకుట్టి నట్టయినా లేకపోవడం బాధాకరమని, .ఇప్పటికైనా స్పందించి, తక్షణం చర్యలు చేపట్టి మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు

దిష్టిబొమ్మలా నీటి పథకం ట్యాంక్

మహిళా చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు నివారణ, నిషేధం సంస్కరణ చట్టాలపై స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద మంగళవారం మహిళలకు ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ మేరీ సువార్త 'అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహిళలు కోసం ప్రభుత్వం దిశ పోలీస్ స్టేషన్, దిశ యాప్, దిశా చట్టం తీసుకొచ్చిందని, దీనికి మహిళలందరూ వినియోగించుకోవాలని సూచించారు. మహిళలు వివక్ష, అవమానాలు, లైంగిక వేధింపులకు గురైతే దిశ చట్టానికి అనుగుణంగా తక్షణమే పోలీసులను ఆశ్రయించి రక్షణ, న్యాయం పొందాలని సూచించారు. జ్యోతిలత, ఎసిసిసి కోఆర్డినేటర్ లిఖిత, అడ్వకేట్ వి.యశస్విని, లేబర్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ రమ్య, మెప్మా సిఎల్ ఆర్పి గోవిందమ్మ, రవి, అంగన్వాడీ సూపర్వైజర్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్, అంగన్వాడీలు పాల్గొన్నారు.

రాజవరంలో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్యసేవలు

రోగులను పరీక్షిస్తున్న డాక్టర్లు కావ్య, రత్నశేఖర్

ప్రజాశక్తి -పాయకరావుపేట : మండలంలోని శ్రీరాంపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి, రాజవరం గ్రామ సచివాలయం వద్ద మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా వైద్యశిబిరం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, చిన్నపిల్లలతోపాటు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పి కావ్య, 104 మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బత్తుల రత్నశేఖర్ వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులను బిపి, సుగర్, ఫిట్స్, గుండె జబ్బులు, పక్షవాతం, థైరాయిడ్, టిబి ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారికి తగు ఆరోగ్యసూచనలను చేశారు. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పిఎస్‌వియస్ .ప్రసాద్, వైద్యసిబ్బంది ఆర్.శ్రీలక్ష్మి, స్థానిక సచివాలయం హెల్త్ సెక్రెటరీ ఎల్.నాగసత్యవతి , 104 డిఇఓ డి.శివలక్ష్మి , 104 సిబ్బంది ఎంటికె రాజు, సచివాలయం సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నక్కపల్లి హాకీ క్రీడాకారుని ప్రతిభ

దుర్గాప్రసాద్

ప్రజాశక్తి -నక్కపల్లి : నక్కపల్లి బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ క్రీడాకారుడు అల్లాడ దుర్గాప్రసాద్ కేరళ కొల్లాం సాయి హాస్టల్‌కు ఎంపికైనట్లు బియస్ హాకీ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, కార్యదర్శి కొల్నాటి తాతాజీ తెలిపారు. మే 10, 11,12 తేదీల్లో కేరళ రాష్ట్రం, కొల్లాం లాల్‌బహదూర్ స్టేడియంలో అండర్-14 హాకీ సెలక్షన్స్‌లో దుర్గాప్రసాద్ అత్యుత్తమైన ప్రతిభతో హాస్టల్‌కు ఎంపికైనట్లు తెలిపారు. నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థి దుర్గాప్రసాద్‌ను అధ్యక్షులు చిన్న అప్పారావు, కోచ్ రాంబాబు, రంజిత్ , కొల్నాటి నానాజీ రామచంద్ర రావు, ప్రసాద్., హైస్కూల్ పిఇటి రాజు అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -కొత్తకోట : రావికమతం మండలం మేజర్ పంచాయతీ కొత్తకోట మెయిన్ రోడ్డులో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎఇ నందన్ ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.. బిఎన్ రోడ్డు విస్తరణలో భాగంగా చెట్ల తొలగింపుతో పాటు కొత్తకోటలో తరచూ విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాన్ని నివారించేందుకు మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు.విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

నాడు - నేడు పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి -కోటవురట్ల: మండల వ్యాప్తంగా రెండో విడత నాడు నేడు పనులు వేగవంతం చేయాలని ఎంఇఓ పి అప్పారావు ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశం మందిరంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ రెండో విడత మంజూరైన పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని, సంబంధిత పనులకు సంబంధించి ఇకపై, బ్యాంక్ అకౌంట్ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు కొత్త మెనూ ప్రకారం న్యాయమైన భోజనాన్ని అందించేందుకు హెచ్ఎంలు చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, కార్యక్రమంలో నాడు నేడు ఇంజనీర్ మూర్తి, పలు పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఇఓ అప్పారావు

హెచ్ఎం రాణి లలితకు అభినందన

హెచ్ఎంకు అభినందనలు తెలుపుతున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి -నక్కపల్లి : ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్, అహ్మదాబాద్ నిర్వహించిన లీడర్‌షిప్ ఎక్సలెన్స్ ఓరియెంటేషన్ కార్యక్రమంలో పాల్గొని వచ్చిన నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి లలితను మంగళవారం హైస్కూల్‌లో ఉపాధ్యాయులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి, దుశ్శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు.. జిల్లా నుండి ఆరుగురు హెచ్ఎంలు దీనికి ఎంపిక కాగా, నక్కపల్లి హెచ్ఎం రాణిలలితకు స్థానం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

పేదల సొంతింటి కల సాకారమే ధ్యేయం

రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి- ఆనందపురం : పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. మండలంలోని తంగుడిబిల్లిలో జగనన్న కాలనీ నిర్మాణాలను మంగళవారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో 21లక్షల 30 వేల ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పేదవారికి సొంత ఇంటి కల నిజం చేస్తున్నామన్నారు. అంతే కాకుండా 30 లక్షల ఇళ్ల పట్టాలను అక్కాచెల్లెళ్లకు అందించామని తెలిపారు. గృహ నిర్మాణాలకు నిధుల కొరత లేదన్నారు. పనులను త్వరగా పూర్తి చేయాలని ప్రతి జిల్లాలోనూ రివ్యూ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా, తాగునీటి సౌకర్యాలపై ఆరా తీశారు.

భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ముచ్చెర్ల పంచాయతీ సచివాలయం లేక సుదూరంలో ఉన్న కనమాం సచివాలయానికి అనుసంధానం చేయడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆనందపురం మండలం వేములవలసలో, పద్మనాభం మండలం అయినాడలో జగనన్న ఇళ్ల విషయంలో సమస్యలు ఉన్నాయని చెప్పారు. భీమిలి మండలంలో 5 గ్రామాలకు ఇచ్చిన జగనన్న ఇళ్ల స్థలాలు నిర్మాణానికి అనుకూలంగా లేదని తెలిపారు. భీమిలి నియోజకవర్గం మూడు మండలాల్లో సుమారు 3000 వేలు మంది సొంత స్థలం కలిగి ఉండి ఇళ్లు కట్టుకొనే స్థితిలో లేరని, వారు నిర్మాణాలు చేసుకునే అవకాశం కల్పించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి ముత్తంశెట్టి మహేష్, ప్రిన్సిపల్ సెక్రటరీ అజేయ్ జైన్, జెఎండి శివ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె.విశ్వనాథన్, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దొరబాబు, ఎలక్ట్రికల్ డిఇ పోలాకి శ్రీనివాసరావు, ఎంపిడిఒ లవరాజు, తహశీల్దార్ రామారావు, జడ్‌పిటిసి కోరాడ వెంకటరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ పాల్గొన్నారు.

సొంత స్థలాల్లో గృహ నిర్మాణాలకు అనుమతి

అనకాపల్లి : అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్రాంతాల్లో సొంత స్థలాల్లో గృహ నిర్మాణానికి అనుమతులు ఇచ్చినట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ వెల్లడించారు. స్థానిక కలెక్టరేట్‌లో గృహ నిర్మాణాల ప్రగతిపై సమీక్షించిన అనంతరం మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వివిధ శాఖల సమన్వయంతో జెట్ స్పీడ్‌తో గృహ నిర్మాణాలు జరగాలన్నారు. నిధుల కొరత లేదని, నిర్మాణం పూర్తయిన వెంటనే బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ రవి పఠాన్ శెట్టి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో జరుగుతున్న గృహ నిర్మాణ పురోగతిని వివరించారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, పరిశ్రమలు శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, గృహ నిర్మాణ శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, శాసనసభ్యులు గొల్ల బాబురావు, అన్నం రెడ్డి అదీప్ రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా స్థాయి అధికారులు, తహశీల్దారులు, ఎంపిడివోలు పాల్గొన్నారు.

అనకాపల్లిలో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

పైడివాడ అగ్రహారంలో ఇళ్ల నిర్మాణాల పరిశీలన

సబ్బవరం : మండలంలోని పైడివాడ అగ్రహారంలో ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేసిన జగనన్న కాలనీ నిర్మాణ పనులను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. విశాఖ మహా నగరం వాసులకు సుమారు 10 వేల మందికి పైడివాడ అగ్రహారంలో ఇళ్ల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, గృహనిర్మాణ శాఖ స్పెషల్ సెక్రటరీ అజయ్ జైన్, విశాఖ, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లు ఎ.మల్లికార్జున, రవి పఠాన్ శెట్టి, జెడ్‌పి వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, ఎంపిపి బోకం సూర్యకుమారి రాము నాయుడు, సర్పంచ్ వడ్డాది అప్పలరాజు, వైసిపి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

363వ రోజుకు మత్స్యకారుల ధర్నా

ఆందోళన చేస్తున్న మత్స్యకారులు

ప్రజాశక్తి -నక్కపల్లి : హెటిరో పైప్‌లైన్ పూర్తిగా తొలగించాలని మత్స్యకార నాయకులు డిమాండ్ చేశారు. పైప్‌లైన్‌కు వ్యతిరేకంగా మత్స్యకార జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన శాంతియుత మహా ధర్నా మంగళవారం నాటికి 363 వ రోజుకు చేరింది. ధర్నా శిబిరం వద్ద పైప్‌లైన్‌కు వ్యతిరేకంగా మత్స్యకారులు పెద్దపెట్టున నినాదాలు చేశారు. మత్స్యకారుల జీవన విధానానికి నష్టం కలిగించే పైప్ లైన్ కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. సమస్య శాశ్వతంగా పరిష్కారమయ్యే వరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి మనబాల రాజేష్, ఎపి మత్స్యకార జెఎసి రాష్ట్ర విద్యార్థి ప్రధాన కార్యదర్శి వాసిపిల్లి సూకరాజు, మత్స్యకార నేత గోసల స్వామి పాల్గొన్నారు.

బాలికకు అరుదైన శస్త్ర చికిత్స

చిన్నారి వద్ద వైద్యచేసిన చిన్న పిల్లల డాక్టర్ల బృందం

ప్రజాశక్తి - నర్సీపట్నం టౌన్ : స్థానిక ఉమా నారాయణ ఆసుపత్రిలో చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పుల్లేటికుర్తి మల్లికార్జునరావు బృందం బాలికకు అరుదైన శస్త్రచికిత్స అందించి ప్రాణాన్ని కాపాడారు. మండలంలోని దుగ్గాడ గ్రామానికి చెందిన పద్మావతి అనే బాలిక వాటర్‌పైప్‌తో మెట్లపై ఆడుతుండగా, ప్రమాదవశాత్తు నోటిలో అంగుటకు గుచ్చుకుపోయి పైభాగం అంతా నుజ్జునుజ్జు అయిపోయింది. తీవ్రరక్తస్రావం జరగడంతో తల్లిదండ్రులు భయాందోళనకు గురై ఉమా నారాయణ ఆసుపత్రిలో వైద్యానికి తీసుకొచ్చారు. డాక్టర్ మల్లికార్జునరావు బృందం డాక్టర్ సంతోష్, డాక్టర్ రమేష్ బాలికకు సర్జరీ చేసి ప్రాణాపాయం నుంచి తప్పించారు. దీంతో బాలిక తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

రహదారి నిర్మాణంపై హర్షం

మాడుగులలో నిర్మాణంలో ఉన్న రోడ్డు

ప్రజాశక్తి -మాడుగుల: మండల కేంద్రంలో మోదకొండమ్మ దేవాలయం వద్ద నుండి రామచంద్రాపురం వరకు రహదారి నిర్మాణం జరుగుతుండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ రహదారిని వెడల్పు చేసి, మట్టి రోడ్డు వేశారు. ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పర్యవేక్షణలో ఉపాధి హామీ నిధులు మ్యాచింగ్ గ్రాంట్ ద్వారా తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి.కొద్ది రోజులుగా రహదారి చదును చేశారు. తర్వాత సుమారు మూడు కిలోమీటర్ల తారురోడ్డు నిర్మాణం జరగనుంది. ఈ మార్గం గుండా రామచంద్రపురం గ్రామంతో పాటు మాడుగుల గ్రామానికి చెందిన అనేకమంది పంట పొలాలు ఉన్నాయి. అంతేకాక జగనన్న ఇళ్ల నిర్మాణం కోసం సుమారు 400 మందికి పట్టాలు మంజూరు చేయడంతో ప్రస్తుతం ఈ గృహల నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయి. రహదారి నిర్మాణంపై రైతు సంఘం నాయకులు భీముని జగన్నాథరావుతోపాటు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణంపై నిరాసక్తత

పికె.పల్లిలో నేటికీ ప్రారంభం కాని పనులు

సౌకర్యాలు కల్పించినా ముందుకు రాని లబ్ధిదారులు

ప్రజాశక్తి -కోటవురట్ల : మండలంలోని పికె.పల్లి గ్రామంలో జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టకపోవడంతో అక్కడ కేటాయించిన స్థలం తుప్పలు డొంకలతో నిండిపోయింది. గ్రామంలో ప్రధాన రహదారిని అనుకొని ఉన్న స్థలాన్ని కేటాయించి నప్పటికీ లబ్ధిదారులు ఆసక్తి చూపక పోవడంపై అధికారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఇప్పటికే లేఅవుట్‌కు మంచినీటి సౌకర్యానికి బోరు ఏర్పాటు, విద్యుత్, రహదారి సౌకర్యాలను కల్పించినప్పటికీ ఎందుకో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలకు ముందుకు రావడం లేదు.పికె.పల్లిలో ఒక ఎకరం ప్రభుత్వ స్థలంలో 30 మంది లబ్ధిదారులకు ఇప్పటికవరకు ఇళ్లస్థలాలను మంజూరు చేసినప్పటికీ ఒక్కటంటే ఒక్క నిర్మాణమైనా ప్రారంభం కాలేదు. పెరిగిన ధరలతో ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయం ఎటూ సరిపోదని, ఇళ్లనిర్మాణాలు పూర్తయ్యేసరికి, సొంతిళ్లు మాట అటుంచితే అప్పులపాలై పోతామేమోనన్న గుబులుతోనే లబ్ధిదారులు ముందుకు రావడం లేదని తెలుస్తోంది. ఎంపిక చేయగా పెరిగిన ధరలత ోనిర్మాణాలు చేపట్టేందుకు వెనకాడుతున్నారు.

పికె.పల్లిలో తుప్పలతో నిండిన జగనన్న కాలనీ

జగనన్న లేఅవుట్‌లో విద్యుత్‌లైన్, బోరు

సిఐటియు జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గొలుగొండ : డిసెంబర్ 18, 19 తేదీలలో పరవాడలో జరగనున్న సిఐటియు 12వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని కెడిపేటలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కార్మిక, ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిఐటియు జిల్లా మహాసభలకు జిల్లావ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొంటారని, 18న భారీ ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందన్నారు. మహాసభలో ఇప్పటివరకు ఉద్యమ విజయాలను సమీక్షించడంతోపాటు భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎం.మంగతాయారు, పంచాయతీ కార్మిక సంఘం నాయకులు ఎం.దేవత, పి.లోవరాజు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐటియు నేతలు

తిరుమలలో మాడుగుల కోలాటం

మాడ వీధుల్లో కోలాటం ప్రదర్శిస్తున్న మాడుగుల మహిళలు

ప్రజాశక్తి -మాడుగుల: తిరుమల శ్రీవారి సన్నిధిలో మాడుగుల గ్రామానికి చెందిన మహిళలు నిర్వహించిన కోలాటం ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది.కొద్ది కాలంగా స్థానిక వేణుగోపాలస్వామి ఆలయం వద్ద శ్రీదేవి పర్యవేక్షణలో మహిళలు, చిన్నారులు కోలాటంతో పాటు పలు నృత్య ప్రదర్శనలు సాధన చేశారు. విశాఖపట్నం సింహాచలం తదితర ప్రదేశాల్లో ప్రదర్శనలు ఇచ్చిన, ఈ బృందం తాజాగా నాలుగు రోజులుగా తిరుపతి సందర్శించి అక్కడ ప్రదర్శనలు ఇస్తున్నారు. కోలాటం, ఇతర నృత్య ప్రదర్శనలతో తిరుమలకు వచ్చే వివిధ ప్రాంతాల భక్తులను అలరిస్తున్నారు. గ్రామానికి చెందిన మాధవి, లోకేశ్వరి అనంతవాణి, పద్మ ప్రియ, సుమ ఆశ్రిత అశ్వని, ఆమని స్వప్న, మాధురి, రత్నాలమ్మ, కృష్ణవేణి, పూర్ణిమ దేవి, దీపేష్ సాధన శ్రీను, జాగని సత్తిబాబు తదితరులతో కూడిన కోలాటం బృందం అనేక ప్రదర్శనలతో అలరిస్తున్నారు.

రూ.15.50 లక్షల జెడ్‌పి నిధులతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-రోలుగుంట : మండలాభివృద్ధి పనులకు గాను జిల్లా పరిషత్ జనరల్ ఫండ్ నుంచి రూ.15.50లక్షలు మంజూరయ్యాయని, మరో రూ.20లక్షలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు చేసినట్లు రోలుగుంట జెడ్‌పిటిసి పోతల లక్ష్మీరమణమ్మ తెలిపారు. చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సహకారంతో మరెన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తాన్నారుకరోనా విపత్కర సమయంలోనూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థిక సమస్యలను అధిగమిస్తూ, నవరత్న పథకాలు అమలు చేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. పార్టీతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు..